www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 191   సోమవారం, ఏప్రిల్ 06, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad


రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

### - అసోం సభలో రాహుల్ గాంధీ విమర్శ



**గౌహతీ ఏప్రిల్ 05:** ప్రజల మధ్యన విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ విద్వేషం వ్యాప్తి చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో అసోంలోని బిశ్వనాథ్ చరియాలీలో ఆదివారం నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మను విద్వేషం విరజిమ్మే నేతగా ఆయన పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే.. హిమంత క్షమాపణలు కోరినా.. వదిలిపెట్టబోమని, చట్టపరంగా కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మిగతా2లో...

## ఎల్పీజీ కష్టాలు

కిలో రూ.500కి చేరిక

భారంగా 'ఛోటా' సిలిండర్

పేదలు, వలస కార్మికులకు తప్పని తిప్పలు

బ్లాక్ మార్కెట్ దందాను కట్టడి చేయలేని ప్రభుత్వాలు





## అమెరికాకు మరో ఎదురు దెబ్బ

రెస్క్యూ విమానాన్ని కూల్చేసిన ఇరాన్..ఐదుగురు మృతి

దిగిరాకుంటే నరకమే : ట్రంప్ అల్టిమేటం

పట్టించుకోని టెహ్రాన్

గల్ఫ్‌పై కొనసాగుతున్న దాడులు



**ఇరాన్, ఏప్రిల్ 05:** ఇరాన్‌పై సాగిస్తున్న యుద్ధంలో అమెరికా దళాలకు మరో ఎదురు దెబ్బ తగిలింది. అమెరికాకు చెందిన ఎఫ్-15ఈ యుద్ధ విమానాన్ని ఇరాన్ కూల్చేయడం, దానిలో ఉన్న ఇద్దరు పైలట్లలో ఒకరు గల్లంతైన విషయం తెలిసిందే. అతని కోసం గాలింపు చర్యలు చేపట్టిన రెస్క్యూ విమానాన్ని కూడా కూల్చేశామని మిగతా2లో...

## నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు

# దిక్సూచి

● బుద్వేలులో హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన ● కార్యనిర్వాహక వ్యవస్థతో కలిసి పనిచేయాలి ● అప్పుడే రాజ్యాంగం సజీవం: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 05:** రాజ్యాంగం సజీవంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థలు తమ లక్ష్యాల విషయంలో ఏకీభవించాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చెప్పారు. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలనేవి ఐచ్ఛికం కాదనీ, అత్యవసరమేననీ, వాటిని బలోపేతం చేయటం తప్పనిసరి అని అన్నారు. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు కృషిని కొనసాగిస్తున్నాయని ప్రశంసించారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని బుద్వేల్‌లో రాష్ట్ర హైకోర్టు జోన్-2 భవన నిర్మాణ పనులకు సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి జస్టిస్ సూర్యాకాంత్ మిగతా2లో...




## భారత ఆర్థిక వృద్ధి రేటులో కోత

### ఆరు శాతానికి తగ్గింపు : మూడీస్ నివేదిక

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05:** మూడీస్ రేటింగ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారతదేశ ఆర్థిక వృద్ధి అంచనాలను 6శాతానికి తగ్గించింది. గతేడాది ఆర్థిక వృద్ధి 6.8 శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో వృద్ధి వేగం మందగిస్తోందని, ద్రవ్యోల్బణాన్ని పెంచే ప్రమాదం ఉందని మూడీస్ పేర్కొంది. భారతదేశ క్రెడిట్ రేటింగ్స్‌పై నివేదికను మూడీస్ ఆదివారం విడుదల చేసింది. యుద్ధం కారణంగా దీర్ఘకాలిక అంతరాయాలు ముఖ్యంగా ఎల్‌పీజీ రవాణా కారణంగా భవిష్యత్తులో గృహాలకు ఎల్‌పీజీ కొరత, అధిక ఇంధన, రవాణా ఖర్చులకు అలాగే దిగుమతి చేసుకున్న ఎరువులపై భారత్ ఆధారపడటంతో ఆహార ద్రవ్యోల్బణానికి దారితీయవచ్చని పేర్కొంది."పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా అధిక ధరలు, పెరిగిన మిగతా2లో...

## నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

373 ఎకరాల భూమిని తన్నుకుపోతున్న కాంగ్రెస్ పెద్దలు

కబ్జా కంపెనీల వెనుక మంత్రి పొంగులేటి కుటుంబం

అధికార పార్టీ నేతల ఆక్రమణలు హైడ్రాకు కనిపించడం లేదా?

ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో అక్కడికి వెళ్తాం : మాజీమంత్రి హరీశ్‌రావు హెచ్చరిక




## జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది

### - ఏపీ మంత్రుల తీవ్ర విమర్శలు



**అమరావతి, ఏప్రిల్ 05:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోందని పార్థసారథి వ్యాఖ్యానించారు. విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు మిగతా2లో...


## నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవం

కమలనాథులు చురుగ్గా పాల్గొనాలి

ప్రతి ఇంటిపై జెండా రెపరెపలాడాలి: పార్టీ చీఫ్ రాంచందర్ రావు పిలుపు



**హైదరాబాద్ ఏప్రిల్ 05:** బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమ వారం (6న) పార్టీ శ్రేణులు పార్టీ నిర్దేశిం చిన వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పార్టీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని, ఇంటి యజమాని అనుమతితో వారి ఇంటిపై పార్టీ జెండా ఎగుర వేయాలని ఆయన సూచించారు. దీంతో జాతీయ గౌరవ భావన, ప్రజా భాగస్వామ్యం, పార్టీ పట్ల ప్రజల ఆత్మీయ అనుబంధం మరింత బలపడుతోంది. అనేక ప్రాంతాల్లో ఈ కార్యక్రమానికి ఎంతో సానుకూల స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు ఘనంగా జరుపుకోనున్నారని ఆయన చెప్పారు. వేడుకలకు ముందు రోజే ప్రతి బూత్‌లో, ప్రతి ప్రాంతంలో పార్టీ కార్యకర్తలు ఇప్పటికే పార్టీ జెండాను ఆవిష్కరించడం ప్రారంభించి, పార్టీ సందేశాన్ని ప్రజల్లోకి మిగతా2లో...




## తెలంగాణ సక్సెస్‌ఫుల్ స్టార్టప్

ఎఐ, లైఫ్‌సైన్సెస్, ఫిన్‌టెక్, అగ్రిటెక్ తదితర రంగాల సమ్మేళనంతోనే వృద్ధి సాధ్యం విదేశాల్లోని మన విద్యార్థులు, నిపుణులు భారత

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి కొలంబియా బిజినెస్ స్కూల్ 'ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్'లో కెటిఆర్ ప్రసంగం

**హైదరాబాద్ ఏప్రిల్ 05:** స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన స్టార్టప్ స్టేట్ తెలంగాణ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అభివర్ణించారు. అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ప్రతిష్టాత్మక కొలంబియా బిజినెస్ స్కూల్‌లో జరిగిన 21వ వార్షిక ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ ఇన్వెస్టర్లను మిగతా2లో...

## ఆప్ నేతలకు రాఘవ చద్దా కౌంటర్

### - సినిమా ఇంకా ఉందని వీడియోలతో ఎదురుదాడి



**న్యూఢిల్లీ ఏప్రిల్ 05:** పంజాబ్ వేదికగా ఆమ్ ఆద్మీపార్టీలో సంక్షోభం ముదిరింది. ఆప్ రాజ్యసభ సభ్యులు ఎంపి రాఘవ చద్దా ఆదివారం పార్టీ నాయకత్వంపై ఎదురుదాడికి దిగారు. సినిమా అయిపోలేదు. ఇంకా మిగిలే ఉంది. పైగా ఇప్పుడే అసలు సినిమా అంటూ వీడియోలు విడుదల చేశారు. పార్లమెంట్‌లో పంజాబ్ సమస్యలను రాఘవ ప్రస్తావించడం లేదనే పార్టీ అంతర్గత వాదనను

మిగతా2లో...

సోమవారం, ఏప్రిల్ 06, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఎల్పీజీ కష్టాలు

**న్యూఢిల్లీ ఏప్రిల్ 05:** మధ్యప్రాచ్య యుద్ధం వల్ల ఎల్పీజీ సరఫరా తీవ్రంగా ప్రభావితమైంది. 14.2 కిలోల గృహ సిలిండర్ బ్లాక్ మార్కెట్‌లో రూ.3000 వరకు అమ్ముడవుతోంది. అధికార ధర మాత్రం రూ.914 మాత్రమే. 5 కిలోల సిలిండర్ రీఫిల్ ధర కిలోకు రూ.400-500కు పెరిగింది. ఈ పరిస్థితిలో చిన్న సిలిండర్ ధర పెద్దదాని కంటే ఎక్కువైంది. అందుకే 'ఛోటా' సిలిండర్ ఇప్పుడు 'పెద్దది'గా మారిందని భావిస్తున్నారు. వలసకార్మికులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు ఈ ఐదు కిలోల సిలిండర్‌పై ఆధార పడుతుంటారు. కానీ ప్రస్తుత ధరల వల్ల రీఫిల్ చేయించడం మోయలేని భారంగా మారుతోంది. నోయిడాకు చెందిన పునీత్‌కుమార్ తన పాత ఐదు కిలోల చోటు సిలిండర్‌ను తిరిగి ఉపయోగించాలని భావించాడు. కానీ ఎల్పీజీ కొతర కారణంగా దాన్ని రీఫిల్ చేయించుకోలేకపోయాడు. ధరలు చాలా ఎక్కువగా ఉండటంతో, సాధారణ 14 కిలోల సిలిండర్ కోసం వేచి ఉండడమే మంచిదనుకున్నాడు. నోయిడాలోని రాహుల్ రంజన్ కూడా కిలోకు రూ.400 చెల్లించాలని అడిగారని చెప్పారు. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఓఎంసీలు) చట్టబద్ధంగా 'చోటు', 'మినీ', 'అప్పు' అనే ఐదు కిలోల సిలిండర్లను అందిస్తున్నాయి. కానీ వాటి లభ్యత సమస్యగా మారడం ఆందోళనకరమని విశ్లేషకులు చెప్తున్నారు. ప్రభుత్వం సరఫరా నిలకడగా ఉంటుందని చెప్పినా.. చాలా చోట్ల పది నుంచి 45 రోజుల వరకు సిలిండర్ డెలివరీ ఆలస్యం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఎల్పీజీ కోసం ప్రజలు గొడవలకు దిగిన ఘటనలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా చిన్న సిలిండర్‌పై ఆధారపడే వలస కార్మికులు తీవ్రంగా ప్రభావితమయ్యారు. అధిక ధరల కారణంగా కొంతమంది తమ గ్రామాలకు తిరిగి వెళ్లిపోయారు. నోయిడాలోని ఒక స్ట్రీట్ ఫుడ్ విక్రేత గ్యాస్ కొనలేక బొగ్గు స్టవ్‌కు మారాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఆ తర్వాత అతను స్వగ్రామానికి వెళ్లిపోయాడు. చిన్న సిలిండర్ ఒకప్పుడు మధ్యతరగతి వారికి గుర్తుగా ఉండేది.ఇప్పుడు అదే పేదలకు జీవనాధారం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో దాన్ని పొందడం కష్టమైంది. ముంబయి, ఢిల్లీ వంటి నగరాల్లో చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులు ఈ సిలిండర్లపై ఆధారపడుతుంటారు. కానీ ఇప్పుడు వాటి రీఫిల్ ధరలు అధికంగా ఉండటంతో వ్యాపారం కొనసాగించడం కష్టమవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బ్లాక్ మార్కెట్ దందా సాగుతోంది. పోలీసులు బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నా.. అక్రమ దందా మాత్రం ఆగటం లేదు. ప్రభుత్వం ఈ మినీ సిలిండర్ల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. వలస కార్మికులకు 30,000 సిలిండర్లు పంపిణీ చేశారు. మార్చి 23 తర్వాత 3.9 లక్షల సిలిండర్లు అమ్ముడయ్యాయి. అయితే ధర కూడా పెరిగి రూ.649కు ఎగబాకింది. ఈ సిలిండర్లు సులభంగా పొందవచ్చని కంపెనీలు చెప్తున్నా.. వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది. చాలా చోట్ల అవి అందుబాటులో లేవని ప్రజలు చెప్తున్నారు. బుకింగ్ చేసినా స్టాక్ లేదని చెప్పడం, హెల్ప్‌లైన్ పని చేయకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ప్రజలు ప్రభుత్వాలు, అధికార యంత్రాంగాల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాకు మరో ఎదురు దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ రివల్యూషనరీ గార్డులు ప్రకటించారు. పైలట్‌ను రక్షించామంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన చేసిన తర్వాత ఇరాన్ మీడియా ఓ వార్తను అందించింది. దాని ప్రకారం...కూలిపోయిన యుద్ధ విమానానికి చెందిన పైలట్ కోసం గాలింపు జరుపుతున్న అమెరికా రెస్క్యూ విమానం సీ-130ని ఇస్ఫహాన్ దక్షిణ ప్రాంతంలో ఐఆర్‌జీసీ ధ్వంసం చేసింది. ఖతార్ మీడియా కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది. గాలింపు చర్యలు చేపట్టిన విమానాలకు రీఫ్యూయలింగ్ చేయడానికి సీ-130 వచ్చింది. అయితే అందులోని సిబ్బంది ఏమైందీ తెలియలేదు. గాలింపు సమయంలో ఇరాన్ దళాలు అనేక అమెరికా విమానాలను ధ్వంసం చేశాయి. ఈ సందర్భంగా ఇరాన్ దళాలు జరిపిన దాడులలో ఐదుగురు చనిపోయారు. కూల్చివేతకు గురైన వాటిలో సీ-130 విమానంతో పాటు రెండు బ్లాక్‌హాక్ హెలికాప్టర్లు కూడా ఉన్నాయి. **పైలట్‌ను రక్షించాం : ట్రంప్** ఇరాన్‌లో చిక్కుపోయిన రెండో పైలట్‌ను రక్షించామని, ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత సాహసోపేతమైన ఆపరేషన్ అని ట్రంప్ చెప్పుకొచ్చారు. ఇరాన్‌లోని ప్రమాదకరమైన పర్వతాల్లో అతనిని గుర్తించారని, ప్రస్తు తం అతను అమెరికా బలగాల రక్షణలో ఉన్నాడని తెలిపా రు. పైలట్‌ను తీసుకొని రావడానికి ప్రపంచంలోనే అత్యం త ప్రాణాంతక ఆయుధాలతో అనేక విమానాలను పంపా మన్నారు. పైలట్ గాయపడినప్పటికీ కోలుకుంటు న్నాడని చెప్పారు. **ఇరాన్ సీనియర్ అధికారులను చంపేశాం** ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై జరిపిన దాడులలో ఆ దేశానికి చెందిన పలువురు సీనియర్ సైనికాధికారులు చనిపోయారని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. దాడికి సంబంధించి ఒక నిమిషం ఏడు సెకన్ల నిడివి కలిగిన వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. అందులో భారీ పేలుడు శబ్దాలు వినిపించాయి. ఆకాశంలో దట్టమైన పొగలు అలము కున్నాయి. అయితే ఈ దాడులు ఎప్పుడు జరిగిందీ ట్రంప్ వెల్లడించలేదు. తమతో ఒప్పందం చేసుకొని, హర్మూజ్ జలసంధిని తెరవని పక్షంలో నరకాన్ని చవిచూడాల్సి ఉంటుందంటూ హెచ్చరిక జారీ చేసిన తర్వాత ట్రంప్ ఈ వీడియోను విడుదల చేయడం గమనార్హం. ఇరాన్ కూడా ఈ దాడులపై ఇంతవరకూ స్పందించలేదు. ఇదిలావుండగా యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన ఇరాన్ కమాండర్ ఖస్సెమ్ సోలైమని బంధువుగా గుర్తించిన ఓ మహిళ శాశ్వత నివాస హోదాను అమెరికా రద్దు చేసింది. సొలైమని బంధువు హమిదెహ్ సొలైమని అఫ్షర్‌ను, ఆమె కుమార్తెను ఇమ్మిగ్రేషన్ అధికారులు నిర్బంధించారని, వారిని దేశం నుంచి బయటికి పంపే ప్రయత్నం జరుగుతోందని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో చెప్పారు. **కువైట్ చమురు సెక్టార్ కాంప్లెక్స్‌పై ఇరాన్ దాడి** గల్ఫ్‌లోని కువైట్‌పై ఇరాన్ ఆదివారం విరుచుకు పడింది. షువైఖ్ చమురు సెక్టార్ ప్రాంగణంపై డ్రోన్ దాడి జరిపింది.

# నేర్చుకోవడమే న్యాయవ్యవస్థకు దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలో నే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాలన్నింటినీ సకల సౌకర్యాలతో ఒకే ప్రాంగణంలో నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించటం అభినందనీయమన్నారు. న్యాయవ్యవస్థ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుందని చెప్పారు. మనం సిద్ధాంతం నుంచి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుందనీ, నేర్చుకోవడం మానేస్తే న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆగిపోతుందని వివరించారు. హైకోర్టు ఆడిటోరియంలో జిల్లాల న్యాయ సదస్సులు, శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.మూడు అంతస్తుల్లో నిర్మిస్తున్న సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదనీ, భద్రపరిచిన, అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పునూ బలోపేతం చేస్తాయని చెప్పారు. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వటం హర్షణీయమంటూ ప్రభుత్వ ప్రణాళికను ప్రసంసించారు. సుస్థిర మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారన్నారు. ఈ భవనం తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం కాబట్టి ఈ భూమిని గౌరవించాలని సూచించారు. కొత్త భవనం కోసం వందెకరాలు కేటాయించడమేగాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ.2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సీజేఐ ధన్యవాదాలు తెలిపారు.రాబోయే వందేండ్ల పాటు సేవలందించేలా రూపొందించిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేండ్లలో పూర్తవుతుందని చెప్పారు. 2024లో శంకుస్థాపన చేసిన జోన్-1 పురోగతిపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ, జోన్-2 కూడా మరో కీలకమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పీఎస్ నరసింహ, ఉజ్జల్ భూయాన్, ఎస్వీ భట్టి, అలోక్ అరధే, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్‌కుమార్ సింగ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, రోడ్లు, భవనాల శాఖ సెక్రెటరీ వికాస్‌రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌జీ కర్ణన్, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఈ భవన నిర్మాణ డ్రాయింగ్‌లు, కోర్టు నమూనాలను సీజేఐ, సీఎం తదితరులు పరిశీలించారు. **ప్రార్థనా మందిరాలకంటే పవిత్రం : సీఎం రేవంత్‌రెడ్డి** కోర్టును నిర్మిస్తే ఒక పవిత్ర స్థలాన్ని నిర్మించినట్టే. గుడి, మసీదు, చర్చి కంటే ఎక్కువగా అన్ని మతాల వారందరికీ ఇది ఒక పవిత్రమైన ప్రదేశం. తన ప్రజా జీవితంలో ఈ శంకుస్థాపన సందర్భాన్ని ఒక అరుదైన, చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తుంది.

# నాదర్‌గుల్‌లో రూ.7వేల కోట్ల భూకుంభకోణం

**హైదరాబాద్, ఏప్రిల్ 05:** హైదరాబాద్‌లోని నాదర్‌గుల్‌లో రూ.ఏడు వేల కోట్ల విలువైన భూకుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. అక్కడ సర్వేనెంబర్ 613 (కొత్త సర్వే నెంబర్ 119)లో ఉన్న 373 ఎకరాల ప్రభుత్వ భూమిని కాంగ్రెస్ పెద్దలు గద్దల్లా తన్నుకుపోతున్నారని అన్నారు. ఈ కుంభకోణం వెనుక ప్రభుత్వ పెద్దలు, మంత్రులున్నారని ఆరోపించారు. అందుకే రక్షకులే భక్షకులుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములుగా ప్రకటించాలని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు లేఖ రాస్తే నాటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 2008లో ప్రభుత్వ భూములుగా అసెంబ్లీలో ప్రకటించి ఏపీఐఐసీకి అప్పగించారని గుర్తు చేశారు.కౌసల్య, మమత వంటి మహిళా రైతులు 40 ఏండ్లుగా ఆ భూమినే నమ్ముకుని బతుకుతున్నారని వివరించారు. వారికి రూ.ఐదు లక్షలు, రూ.పది లక్షలు ఆశ చూపి వెళ్లగొట్టాలని చూస్తున్నారనీ, బోర్లు, కంచెలను ధ్వంసం చేశారని అన్నారు. నాదర్‌గుల్ భూములు శివరాజ్ బహదూర్‌వేనని ఆయన చెప్పినా 2005లోనే ఆర్డీవో ప్రభుత్వ భూమి అని స్పష్టం చేశారని చెప్పారు. 2017లో హైకోర్టు కూడా ఇది ప్రభుత్వ భూమి అంటూ చెప్పిందన్నారు. ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి 373 ఎకరాలుండే అవకాశం లేదనీ, అయినా 2016లో శివరాజ్ బహదూర్ ఆ భూములను ఆల్ఫా, ఒమేగా, యునిటెక్ కంపెనీలకు విక్రయించారని అన్నారు. చట్టంలోని సెక్షన్ ఎనిమిది, సెక్షన్ 17 ప్రకారం ల్యాండ్ సీలింగ్ డిక్లరేషన్ ఇవ్వకుండా భూములను అమ్మే హక్కు లేదన్నారు.ఆ విక్రయాలు చెల్లవనీ, ఇది సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో ఉంటుందని కందుకూరు ఆర్డీవో తేల్చిచెప్పారని గుర్తు చేశారు. ఆర్డీవో నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఆ కంపెనీలు హైకోర్టుకు వెళ్తే ఆర్డీవో నిర్ణయమే సరైనదనీ, ఆ భూముల క్రయవిక్రయాలు చెల్లవని సింగిల్ బెంచ్, డివిజన్ బెంచ్ స్పష్టం చేశాయని వివరించారు. అమ్మిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించిందన్నారు. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ వాళ్లు సుప్రీంకోర్టుకు వెళ్లారనీ, ప్రస్తుతం జస్టిస్ పంకజ్ మిట్టల్, జస్టిస్ ప్రసన్న ధర్మాసనం వద్ద ఆ కేసు మంగళవారం విచారణకు రానుందని అన్నారు. భూభారతి పోర్టల్‌లో చూసినా అది ప్రభుత్వ భూమి ప్రొహిబిటెడ్ ల్యాండ్‌గానే చూపిస్తోందని వివరించారు.చెరువులను కాపాడుతున్నానని చెప్పే రేవంత్‌రెడ్డికి నాదర్‌గుల్ భూకబ్జాలు కనిపించడం లేదా?అని ప్రశ్నించారు. ఈ భారీ భూ కుంభకోణం, భూ కబ్జా కంపెనీల వెనుక రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కుటుంబమే ఉందని ఆరోపించారు. పేదల ఇండ్లు కూలగొట్టే 'హైడ్రా'కు అధికార పార్టీ నేతల కబ్జాలు, చెరువుల ఆక్రమణలు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే కబ్జాదారులను అరెస్ట్ చేసి, రైతులను భూముల్లోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. నాదర్‌గుల్ భూములపై సోమవారం ఉదయం వరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అక్కడికి వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్వేషం జొప్పిస్తున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ అన్నారు. హిమంతను దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రిగా రాహుల్ పేర్కొన్నారు. అసోంకు చెందిన సుప్రసిద్ధ గాయకుడు, కీర్తిశేషులు జుబిన్ గర్గ్.. రాష్ట్ర ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు తన జీవితాంతం కృషి చేశారన్నారు. ఆయన ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదన్నారు.తమ కాంగ్రెస్ పార్టీ భావజాలం కూడా అలాంటిదేనని, ద్వేషానికి వ్యతిరేకంగా ప్రేమను పంచడమే తమ సిద్ధాంతమని తెలిపారు. అస్సాంలో తాము అధికారంలోకి వస్తే.. జుబిన్ మృతి కేసులో దోషులను 100 రోజుల్లోగా శిక్షిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని ఆరు సామాజిక తరగతులకు షెడ్యూలు తెగ (ఎస్టీ) హోదా ఇస్తామని, తేయాకు కార్మికులకు రోజుకు రూ.450 చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిమంత నేతృత్వంలోని బీజేపీ సర్కారు రాష్ట్ర ప్రజల్లో విద్వేషాన్ని వ్యాప్తి చేస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. హిమంత అవినీతి చిట్టా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వద్ద ఉందన్నారు. ఇక్కడి ప్రభుత్వాన్ని ఢిల్లీ నుంచి నియంత్రిస్తున్నారని, రాష్ట్రాన్ని బీజేపీ ఏటీఎంగా మార్చేశారని విమర్శించారు.

# భారత ఆర్థిక వృద్ధి రేటులో కోత

(మొదటి పేజీ తరువాయి)

ముడి సరుకుల వ్యయాల మధ్య ప్రయివేట్ వినియోగం క్షీణించడం, స్థూల స్థిర మూలధన నిర్మాణం బలహీనం కావడం భారతదేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం దృష్ట్యా 2026-27లో వాస్తవ జీడిపి వృద్ధి రేటు గతంలో 6.8 స్థాయి నుండి తగ్గి 6శాతానికి పరిమితమవుతుందని అంచనావేస్తున్నాం" అని మూడీస్ నివేదిక తెలిపింది."ప్రస్తుతం ద్రవ్యోల్బణం అదుపులో ఉన్నప్పటికీ.. భౌగోళిక, రాజకీయ ఇబ్బందులు ద్రవ్యోల్బణ అంచనాలను పెరుగుదల దిశగా మళ్లించాయి" అని మూడీస్ పేర్కొంది. 2026 ఆర్థిక సంవత్సరంలో 2.4శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం, 2027లో సగటున 4.8శాతానికి చేరుకుంటుందని అంచనా వేసింది. ద్రవ్యోల్బణ ముప్పు తలెత్తడం, వృద్ధి బలంగా కొనసాగడంతో 2026-27 ఆర్థిక సంవత్సరంలో పాలసీ రేట్లు స్థిరంగా కొసాగవచ్చు లేదా క్రమంగా పెరగవచ్చు అని పేర్కొంది. పెరిగిన చమురు, గ్యాస్, ఎరువల ధరలు నిర్దేశిత సబ్సిడీపై ఒత్తిడిని తీవ్రతరం చేస్తాయని, ఫలితంగా బడ్జెట్‌తో పోలిస్తే రాబడి క్షీణతతో పాటు అధిక వ్యయాలకు దారితీయవచ్చని పేర్కొంది.

# జగన్‌ను చూస్తే తుగ్లక్ పాలన గుర్తుకొస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌కు లేదని అన్నారు. మంగళగిరిలో మంత్రి పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. తుగ్లక్ పేరు వినడమే తప్ప చూడలేదని, కానీ జగన్‌ను చూస్తే ఆయనే గుర్తుకొస్తున్నారని చెప్పారు.మూడు రాజధానుల పేరుతో ఆయన మూడు ముక్కలాట ఆడారని పార్థసారథి విమర్శించారు. తాను చెప్పిందే అందరూ వినాలనే ధోరణివల్లే ప్రజలు ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. చంద్రబాబుపై నమ్మకంతోనే రైతులు రాజధానికి భూములు ఇచ్చారని, అలాంటి రైతులను అవమానించిన వైసీపీకి భవిష్యత్తులో పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. మరోవైపు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. తెలుగు జాతిపైన, అమరావతిపైన జగన్‌కు ఎందుకంత కక్ష..? అని ప్రశ్నించారు. జగన్ మొదట అమరావతిని రాజధానిగా అంగీకరించారని, అధికారంలోకి రాగానే మూడు రాజధానులంటూ ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆగిపోయిన రాజధాని నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించామని ఆయన చెప్పారు. జగన్‌కు విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి అన్నారు.

# నేడు బిజెపి ఆవిర్భావ దినోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకెళ్ళడం సంతోషకరమని అన్నారు.బిజెపి కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని జాతీయ సేవ, జాతీయత, క్రమశిక్షణ, ప్రజల పట్ల నిబద్ధత అనే విలువలతో ముందుకు సాగే ఒక మహత్తర జాతీయ ఉద్యమం అని పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త దేశం ముందు - పార్టీ తరువాత - స్వయం చివర అనే భావంతో, పార్టీ సిద్ధాంతాలను మరింతగా ప్రజలకు చేరువ చేసే సంకల్పంతో ముందుకు సాగుతున్నారని ఆయన తెలిపారు. నలభై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని నలభై ఆరు సంవత్సరంలోకి అడుగుపెడుతున్న తమ పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా నిలవడం మనందరికీ గర్వకారణం అని ఆయన వివరించారు. గతంలో జనసంఘ్‌గా ప్రారంభమైన ఈ ప్రయాణం, 1980లో ముంబైలో అటల్ బిహారీ వాజపేయి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీగా రూపుదిద్దుకుని, తన సిద్ధాంత బలం, క్రమశిక్షణ గల కార్యకర్తల శ్రమ, జాతీయ సేవ పట్ల అచంచల నిబద్ధతతో ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని రాంచందర్ రావు వివరించారు.దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చామని, అంతేకాక, రాబోయే కాలంలో కూడా మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రజలు నిర్ణయించుకున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తున్నదని ఆయన తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి, నరేంద్ర మోదీ దేశ ప్రధాన మంత్రులైన తర్వాతనే భారత్ నిజమైన ఆర్థిక మార్పును, అభివృద్ధి యొక్క కొత్త యుగాన్ని చూడడం ప్రారంభించిందని ఆయన వివరించారు. వారిరువురి నాయకత్వం దేశానికి కొత్త దిశను చూపి, అభివృద్ధిని వేగవంతం చేసి, మరింత బలమైన, ఆత్మనిర్భరమైన, అభివృద్ధి చెందిన భారత నిర్మాణానికి పునాది వేసిందని రాంచందర్ రావు తెలిపారు.

# తెలంగాణ సక్సెస్‌ఫుల్ స్టార్టప్

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దేశించి తెలంగాణ సాధించిన అద్భుత ప్రగతిని ఆయన వివరించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దశాబ్ద కాలం పాటు జరిగిన అభివృద్ధి గురించి కెటిఆర్ మాట్లాడుతూ.. సుదీర్ఘ పోరాటం ద్వారా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో పరిపాలన, ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధిలో దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రస్థానం అంటే ఆత్మగౌరవం, ఆకాంక్ష, పురోగతికి నిదర్శనం. తాము అవకాశాల కోసం ఎదురు చూడలేదు అని, వాటిని అందిపుచ్చుకునేందుకు అద్భుతమైన పాలసీలను తయారు చేశామని తెలిపారు.

# ఆప్ నేతలకు రాఘవ చద్ధా కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తోసిపుచ్చారు. పార్లమెంట్‌లో తన ప్రసంగాలను తెలియచేస్తూ తాజాగా మూడు నిమిషాల వీడియోను వెలువరించారు. నిజానిజాలు ఈ దృశ్య శ్రవణ సాధనాలు తెలియచేస్తామని స్పందించారు. తనకు వ్యతిరేకంగా పార్టీలో తప్పుడు కథలతో ప్రచారానికి దిగుతున్నారని, దీనికి తాను ప్రతిస్పందన ఇచ్చుకోవల్సి ఉంటుందని తెలిపారు. రాజ్యసభలో ఆప్ ఉపనేత పదవి నుంచి ఇటీవల ఆయనను తొలిగించారు. ఇది వివాదాస్పదం అయింది. పంజాబ్ విషయాలను తాను ప్రస్తావించడం లేదని చెప్పడం కించపర్చడమే అని పేర్కొన్నారు. పంజాబ్ తనకు ఓ మైక్ అనుకోరాదని, అంతకు మించి ఓ ఇల్లు, తన ఆత్మ అని తెలిపిన రాఘవ పంజాబ్ కోసం స్పందించడం తన బాద్యత అని తేల్చిచెప్పారు. రైతులకు కనీస మద్దతు ధరలు, భగత్ సింగ్‌కు భారత్ రత్న, భూగర్భ జలాల తగ్గుముఖం, నన్‌కానా సాహిబ్ కారిడార్ వంటి విషయాలపై మాట్లాడానని తెలిపారు. సంబంధిత వీడియోలు అందరి ముందుంచుతున్నాను మిత్రమా అని సవాలు విసిరారు. పంజాబ్ ఎమ్మెల్యేలు ఎన్నుకోవడం వల్లనే రాజ్యసభకు చద్ధా వెళ్లారని, అయితే ఆయన పల్లెత్తు మాట కూడా పంజాబ్ కోసం మాట్లాడటం లేదని పంజాబ్‌లోని ఆప్ నాయకత్వం విమర్శిస్తోంది. ఆయన మౌనం దేనికి సంకేతం అని పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, ఆప్ పంజాబ్ విభాగం అధ్యక్షులు అమన్ ఆరోరా , సీనియర్ నేత కుల్దీప్ సింగ్ ధాలీవాల్ చేస్తున్న విమర్శలకు ఇప్పుడు గౌరవప్రదంగానే రాఘవ కౌంటర్ ఇచ్చారు.

## ప్రేమ, సహనం, నిరీక్షణల సమ్మేళనం -- పవిత్ర ఈస్టర్ పర్వదిన శుభాకాంక్షలు

**-- జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబూరావు**



**బాలానగర్ ఏప్రిల్ 06 ( పీపుల్స్ న్యూస్):**భారత దేశ దళితులకు సామాజిక న్యాయం కోసం పోరాడి, వారి అభ్యున్నతికై కృషి చేసిన మహాత్ముడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు వందనాల ని జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబూరావు తెలిపారు. ఈ నేపథ్యంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి, చేసిన సేవలు మనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయి. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ డివిజన్ పరిధిలోని పవిత్ర ఈస్టర్ పర్వదినం పురస్కరించుకుని మరణాన్ని జయించి మానవాళికి ఆశాకిరణంగా తిరిగి వెలిగిన యేసుక్రీస్తు పునరుత్థానం ప్రపంచానికి నూతన సందేశాన్ని అందించింది. ప్రేమ, త్యాగం, కరుణలతో నిండిన ఈ మహిమాన్విత ఘడియ, ప్రతి మనసులో విశ్వాసాన్ని నింపుతూ జీవనానికి కొత్త అర్థాన్ని ఇచ్చింది. ఈ పవిత్ర ఈస్టర్ సందర్భంగా మనలోని చీకట్లను తొలగించి, ప్రేమతో, సహనంతో, నమ్మకంతో ముందుకు సాగాలని ఈ సందేశం తెలియజేస్తుంది. యేసు ప్రభువు పునర్జీవం మన జీవితాల్లో కొత్త ఆశలను, కొత్త వెలుగులను ప్రసరింపజేస్తుంది..మరణాన్ని జయించి ఆశను మళ్లీ వెలిగించిన ఈ దివ్య దినాన, ప్రేమ, కరుణ, త్యాగానికి ప్రతీకగా నిలిచిన ఈస్టర్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు. ఈ పవిత్ర దినం మీ జీవితాల్లో ఆనందం, శాంతి, ఆరోగ్యం, విజయాలు నింపాలని ఆకాంక్షించారు

## ఓబీసీ గణన చేయకపోతే కేంద్రంపై యుద్ధమే

**-వేముల మహేందర్ గౌడ్**




**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 05 ( పీపుల్స్ న్యూస్):** దేశంలో ఓబీసీల భవిష్యత్తు అంధకారం కాకూడదంటే కేంద్రం వెంటనే కులగణన చేపట్టాలని, లేనిపక్షంలో బీసీ సమాజం కేంద్రంపై యుద్ధం ప్రకటిస్తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న డిజిటల్ సెన్సెస్ విధానాన్ని మహేందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఇండ్లలో స్లాబ్ కు ఏం వాడారు? ఇల్లు కూలిపోతుందా? వంటి అనవసర వివరాలు సేకరిస్తున్న కేంద్రం, ఓబీసీల వివరాలను సేకరించడానికి ఎందుకు వెనుకాడుతోందని ప్రశ్నించారు. కేవలం ఎస్సీ, ఎస్టీల లెక్కలు మాత్రమే తీసి..ఓబీసీలను విస్మరించడం వారిని అణిచివేయడమేనని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఆదేశాల మేరకే నడుస్తోందని, అందుకే ఓబీసీల లిస్టును పక్కన పెట్టారని ఆరోపించారు. 'బీజేపీకి హిందువుల ఓట్లు కావాలి కానీ, హిందువుల్లో మెజార్టీగా ఉన్న ఓబీసీల అభివృద్ధి వద్దా?' అని నిలదీశారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఓబీసీలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారని, వారి లెక్కలు తేల్చకపోతే రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలు ఎలా అందుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బీసీ సమాజం మేల్కొనకపోతే భవిష్యత్ తరాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. బీసీల ఓట్లతో గద్దెనెక్కి..బీసీలపై సారీ చేస్తున్న అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలను కాలగర్భంలో కలిపితేనే బీసీ సమాజానికి మేలు కలుగుతుందన్నారు. ఓబీసీ మేలుకో..నీ రాజ్యం ఏలుకో, ఓట్లు మావే..సీట్లు మావే..ఢిల్లీ పీఠం మాదే అనే నినాదంతో.. బీసీల ఓట్లు బీసీలే వేసుకొని బీసీ రాజ్యాధికారానికి పునాదులు వేయాలని మహేందర్ గౌడ్ బీసీ లోకానికి పిలుపునిచ్చారు.

## బాలానగర్ రహదారిపై ప్రమాదం: దర్గాను ఢీకొన్న బైక్.. వ్యక్తి అక్కడికక్కడే మృతి .....



**బాలానగర్ ఏప్రిల్ 06 ( పీపుల్స్ న్యూస్):**అతివేగం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ద్విచక్ర వాహనం అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న దర్గాను బలంగా ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన బాలానగర్ జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గౌతమ్ నగర్ ప్రాంతానికి చెందిన అమితావ్ నాయక్ (35) శనివారం తెల్లవారుజామున తన ద్విచక్రవాహనం పైఇంటి నుండి కూకట్‌పల్లి వైపు బయలుదేరారు. బాలానగర్ మండల పరిధిలోని రెడ్ క్లిఫ్ స్కూల్ సమీపానికి చేరుకోగానే, వాహనం ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. అతివేగంతో ఉన్న బైక్ పక్కనే ఉన్న దర్గాను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అమితావ్ నాయక్‌కు తల, శరీర భాగాలపై తీవ్ర గాయాలయ్యాయి. దెబ్బల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆయన ఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. పోలీసులు పంచనామా నిర్వహించిన అనంతరం, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమిక విచారణలో పోలీసులు తేల్చారు. రహదారిపై వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేగ నియంత్రణ పాటించాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు ఈ సందర్భంగా వాహనదారులకు సూచించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు తదుపరి దర్యాప్తు జరుపుతున్నారు.

# బాలానగర్ లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ

**-- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మదన్ మోహన్**



**బాలానగర్ ఏప్రిల్ 06 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలానగర్ డివిజన్‌లో ఆదివారం మహానేత, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మదన్ మోహన్ ఘనంగా నివాళులు అర్పించారు. డివిజన్ పరిధిలోని బాలానగర్ లో యన విగ్రహానికి ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థల నాయకులు, యువకులు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి పూలమాలలు వేసి గౌరవ ప్రదంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖులు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ దేశ నిర్మాణంలో చేసిన సేవలు అపారమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి యువతకు మదర్శకమని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో భాగంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దీపప్రజ్వలన చేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆయన జీవితం, సేవలను వివరించేలా ప్రసంగాలు నిర్వహించారు. కొందరు యువకులు దేశభక్తి గీతాలు పాడుతూ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

# మద్యం మత్తులో యువత చిత్తు

**-అమ్మ కన్నీరు..నాన్న నిస్సహాయం**

**-మద్యం మత్తులో మునిగిన యువత భవిష్యత్తు**

**-ప్రభుత్వానికి ప్రజల ఆరోగ్యం కన్నా..ఆదాయమే ముఖ్యమా?**



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05( పీపుల్స్ న్యూస్)** ఒకప్పుడు ఇంటి ముందు నవ్వులు పూయిస్తూ..తల్లిదండ్రుల ఆశల దీపంగా వెలిగిన ఆ చిన్నారులు..పెరిగి పెద్దవారైన తర్వాత చెడు వ్యసనాలకు బానిసలై..మద్యం మత్తులో తమ భవిష్యత్తును తామే నాశనం చేసుకుంటున్నారు. కళాశాలలో పెనవేసుకున్న స్నేహబంధాలతో పాటు పుట్టి పెరిగిన ఊరిలో చిరుప్రాయం నుండే చిగురించిన చెడు స్నేహాలతో సరదాగా మొదలైన మద్యం అలవాటు క్రమంగా బలపడి బానిసత్వంగా మారి బాటిల్ మత్తు లో తమ భవిష్యత్తును బుగ్గిపాలు చేసుకుంటున్నారు. కౌమార దశలో మొదలైన చిన్న చుక్క ఇప్పుడు కుటుంబాన్ని కుదిపేస్తున్న పెద్ద తుఫాన్ గా మారింది. కొడుకు మత్తును విడిచిపెట్టి మారుతాడని గంపెడు ఆశలు పెట్టుకున్న కన్న తల్లులు కన్నీరు మున్నీరవుతున్నారు. చెడు అలవాట్లకు బానిసలైన చెట్టంత ఎదిగిన కొడుకుని దండించలేని కన్నతండ్రులు నిస్సహాయంగా చూస్తూ..ఈ సమాజంలో మౌనంగా మగ్గిపోతున్నారు. కానీ మత్తులో మునిగిన యువతకు ఆ కన్నీళ్లు కనిపించడం లేదు. ఆ కన్నీళ్ల వెనుక దాగి ఉన్న కష్టం విలువ తెలియటం లేదు. మద్యం మత్తులో ప్రతిరోజు ఒక కుటుంబం చిత్తు అవుతూ చితికి పోతుంది. ప్రతిరోజు ఒక భవిష్యత్ మసకబారి చీకటిమయ మవుతుంది. ఇది కేవలం ఒక ఇంటి కథ కాదు. సమాజాన్ని మొత్తం కుదిపే నిశ్శబ్ద విపత్తుపై ప్రత్యేక కథనం.

-మద్యం మత్తులో మునిగిన యువత భవిష్యత్

పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా యువతలో మద్యం అలవాటు రోజురోజుకీ పెరుగుతోంది. సరదాగా మొదలైన అలవాటు ఇప్పుడు బానిసత్వంగా మారి కుటుంబాలనే కాక సమాజాన్ని కలవరపెడుతోంది. చదువు, ఉద్యోగం, లక్ష్యాలు అన్ని పక్కన పెట్టి మద్యం మత్తులో జీవితాన్ని చిత్తు చేసుకుంటున్న యువత సంఖ్య ఆందోళన కలిగిస్తుంది. కాలేజీ ప్రాంగణాల నుంచి బెల్ట్ షాపుల వరకు యువకులు గుంపులుగా కనిపిస్తూ మద్యం సేవించడం సాధారణమైపోయింది. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కుటుంబ కలహాలు పెరుగుతున్నాయి. తల్లిదండ్రులు కన్నీటి పర్యంతం అవుతుంటే..ప్రభుత్వ యంత్రాంగం మాత్రం ఆదాయం పేరుతో ఖజానా నింపుకుంటూ..మద్యం విక్రయాలను ప్రోత్సహిస్తుందనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. నిరుద్యోగం ఒత్తిడి, చెడు స్నేహాలు, సోషల్ మీడియా ప్రభావం వంటి కారణాలు యువతను మద్యం వైపు నెడుతున్నాయి. ఒకసారి అలవాటు పడితే దాని నుంచి బయటపడడం కష్టమవుతుంది. ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల పెరుగుదల ఇవన్నీ మద్యం మత్తు వల్లే జరుగుతున్న దుష్పరిణామాలని పలువురు ఆరోపిస్తున్నారు. యువతే దేశ భవిష్యత్తు అంటారు. కానీ అదే యువత మద్యం మత్తులో చిత్తు అయితే సమాజం ఎలా ముందుకు సాగుతుంది? మద్యం నియంత్రణపై కఠిన చర్యలు, అవగాహన కార్యక్రమాలు, కుటుంబ స్థాయిలో పర్యవేక్షణ అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

-ప్రభుత్వాలకు ఆదాయమే ముఖ్యమా?

మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం రాష్ట్ర బడ్జెట్ లో కీలకంగా మారింది. కోట్ల రూపాయల ఆదాయం ఖజానాకు చేరుతుండగా, ఇదే సమయంలో యువత మద్యం మత్తులో బానిసలుగా మారుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తుంది. దీంతో ప్రజల్లో ఒక ప్రశ్న గట్టిగా వినిపిస్తోంది. ప్రభుత్వాలకు ప్రజల ఆరోగ్యం కన్నా..ఆదాయమే ముఖ్యమా? ఒకవైపు మద్యం నియంత్రణపై ప్రచారాలు, నినాదాలు..మరోవైపు మద్యం దుకాణాల విస్తరణ ఈ విరుద్ధ పరిస్థితి తల్లిదండ్రుల గుండెల్లో అనుమానాలను పెంచుతోంది."మా పిల్లలు మద్యం మత్తులో నాశనం చేసుకుంటుంటే..ప్రభుత్వాలు మాత్రం ఆదాయ గణాంకాలు చూపుతున్నాయి" అనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వాల వాదన వేరేలా ఉంటుంది. మద్యం పూర్తిగా నిషేధిస్తే అక్రమ రవాణా పెరుగుతుందని, నియంత్రిత విక్రయాల ద్వారా ఆదాయం సంపాదించి సంక్షేమ పథకాలకు వినియోగిస్తున్నామని చెబుతుంటాయి. కానీ సామాజికవేత్తలు మాత్రం మద్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, కుటుంబ విభేదాలు కలిపి చూస్తే ఆర్థిక లాభం కంటే నష్టం ఎక్కువేనని హెచ్చరిస్తున్నారు. ఆదాయం కోసం సమాజ భవిష్యత్తును ఫణంగా పెట్టాలా? లేక ప్రజల ఆరోగ్యం, యువత భవిష్యత్తు కాపాడే విధానాలపై దృష్టి పెట్టాలా? ఈ చర్చకు సమాధానం ఇవ్వాల్సింది మాత్రం ప్రభుత్వాలే.

-దూరం చేయటానికి కఠిన చర్యలు చేపట్టాలి

ఈ విషయంలో పోలీసులతో పాటు సంబంధిత ఎక్సైజ్ అధికారులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. మద్యం మత్తులో యువత దారి తప్పుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు కేవలం ఆదాయం కోణంలో కాకుండా సామాజిక బాధ్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. యువతను మద్యం నుంచి దూరం చేయడానికి కఠిన చర్యలు చేపట్టాలి. పాఠశాలలు, కాలేజీల సమీపంలో మద్యం దుకాణాలపై నిషేధం విధించాలి. అండర్ ఏజ్ కు మద్యం విక్రయించే వైన్ షాప్ నిర్వాహకులకు కఠిన శిక్షలు విధించాలి. రాత్రి వేళల్లో విక్రయాలపై పరిమితి విధించి, గస్తీలు పెంచి రాత్రివేళ అమ్మకాలకు అడ్డుకట్ట వేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వాహనదారులపై ఉదాసీనత ప్రదర్శించకుండా ఉక్కు పాదం మోపాలి. స్కూల్లు, కాలేజీల్లో దుష్ప్రభావాలపై ప్రత్యేక సెషన్లుగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. సోషల్ మీడియా, టీవీల ద్వారా అవగాహన ప్రచారాలు, మత్తు పదార్థాల వలన కుటుంబాలు పడుతున్న కష్టాలపై డాక్యుమెంటరీలు తీసి యువతను మరింత చైతన్యం చేయాలి.

# ఇంద్రానగర్‌లో సిపిఐ ఇంటింటి కార్యక్రమం -- అభివృద్ధి కోసం గళమెత్తిన సీపీఐ కార్యదర్శి జి. కృష్ణ




**బాలానగర్ ఏప్రిల్ 06 ( పీపుల్స్ న్యూస్):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బాలానగర్ మండలం పరిధిలోని ఇంద్రానగర్‌లో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ, స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా జి. కృష్ణ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ఇందారగర్ లో దాదాపు 50 సంవత్సరాల చరిత్ర ఉన్న ఇందిరానగర్ ప్రాంతం ఇప్పటికీ అభివృద్ధికి దూరంగా ఉండటం బాధాకరమని అన్నారు. డివిజన్ పరిధిలో స్థానిక కాలనీ ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఆందోళన కలిగించే విషయం అని పేర్కొన్నారు. ప్రధానంగా వెంటనే రోడ్ల నిర్మాణం చేపట్టాలని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని స్థానికులకు వారు నివసిస్తున్న చోటే ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక నివాస ప్రజల సమస్యలపై ఇకపై నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యం" అని జి. కృష్ణ పేర్కొంటూ ఇందిరానగర్ వాసులకు వారున్న చోటే పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని మరోసారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం. దావీదు, కె. మనోచారి, కె. కృష్ణచారి, జి. రాములు, ఈ. ఉమారాణి, నారాయణ, గంగన్న తదితరులు పాల్గొన్నారు. ఇందిరానగర్ అభివృద్ధి కోసం సీపీఐ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# బాబూజీ జయంతి సందర్భంగా బాలానగర్‌లో ఘన నివాళులు

**-- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**




**బాలానగర్ ఏప్రిల్ 06 ( పీపుల్స్ న్యూస్):**ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి, "బాబూజీ"గా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా బాలానగర్ ప్రాంతం భక్తి,గౌరవాలతో కళకళలాడింది. ఆదివారం బాలానగర్ లోని నర్సాపూర్ చౌరస్తాలో ఉన్న బాబూజీ విగ్రహం వద్ద ఘన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ప్రముఖంగా పాల్గొన్నారు. దళిత సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు, యువత భారీ సంఖ్యలో హాజరై బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుత ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న దేశవ్యాప్తంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని విశేషంగా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. సామాజిక సమానత్వం, దళితుల అభ్యున్నతి, న్యాయ సమాజ నిర్మాణం కోసం బాబూజీ చేసిన సేవలు అపారమని కొనియాడారు.బాబూజీ ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకాలని, ఆయన చూపిన సమానత్వం -- సేవ -- న్యాయం అనే మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం అంతటా దేశభక్తి నినాదాలు, బాబూజీ జయహో నినాదాలతో ప్రాంగణం మార్మోగింది. ఈ ఘన కార్యక్రమం బాలానగర్ ప్రాంతంలో సామాజిక ఐక్యతకు, స్ఫూర్తికి ప్రతీకగా నిలిచింది.

# రామప్ప దేవాలయంను సందర్శించిన ఇటలీ దేశస్తులు



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (పీపుల్స్ న్యూస్) :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని అదివారం రామప్ప దేవాలయం ను ఇటలీ దేశస్తులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వారికి వివరించారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, దశరథ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

# అపరమేధావి డా. దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో గువ్వలగూడెం గ్రామం అంబేద్కర్ నగర్లో కూరగాయల పంపిణీ



**ఖమ్మం / నేలకొండపల్లి/ మార్చి05/( పీపుల్స్ న్యూస్ )** నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో గల అంబేద్కర్ నగర్లో అపరమేధావి డాక్టర్ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో 35 కుటుంబాలకు కూరగాయల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి డా. దివ్యమూర్తి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మాజీ ఉపప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్118వ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. బాబు జగ్జీవన్ రామ్ గొప్ప వ్యక్తి అని ఆయనను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. అభిమానుల సంఘ సభ్యులు మాట్లాడుతూ ఇప్పటివరకు 5 వేదికల మీద కూరగాయలు పంపిణీ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు, అభిమానుల సంఘం రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, పసుమర్తి సీతారాములు, రవికుమార్, నరసింహారావు, అయోధ్య, మార్కు, తదితరులు పాల్గొన్నారు.

# శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**అశ్వరావుపేట, ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండల కేంద్రంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మనవరాళ్ల చెవులు కుట్టు వేడుక, అన్నప్రాసన వేడుకలలో సహచర ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి







**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్) :** రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందగా మరో వ్యక్తికి గాయాలైన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... కేరళకు చెందిన అబ్దుల్ బాసిత్ (26) 2025 లో హనియా అయేషా (22) తో వివాహం చేసుకుని హైదరాబాద్కు వచ్చి, మలబార్ ఫ్యాక్టరీలో ఎక్స్పోర్ట్ ఇన్‌చార్జిగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 4వ తేదిన కూకట్‌పల్లి లేక్‌షోర్ మాల్‌లో "వాజ్వా 2" సినిమా చూడటానికి వెళ్లి, తిరుగు ప్రయాణంలో తమ రెండు చక్రాల వాహనం (నంబర్: కెఎల్ 14ఏబీ 1196) పై వస్తుండగా, మైండ్‌స్పేస్ గేట్‌కు ముందు ఉన్న అండర్‌పాస్ వద్ద, కెఎ 05 ఎఎల్ 6042 నంబర్ గల డీసీఎం వాహనం డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతి వేగంగా వాహనం నడిపి రాత్రి సుమారు 11:30 గంటలకు వీరిని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో అతని భార్య హనియా తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం ఎఐజీ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ ఆమెను మృతి చెందినట్లు ప్రకటించారు. పిటిషనర్‌కు ఎడమ చేతిపై ఇతర శరీర భాగాలపై గాయాలు అయ్యాయి. డీసీఎం వాహనం డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ములుగు ముద్దుబిడ్డకు సముచిత గౌరవం

## తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా 'తిప్పని కోటేశ్వర్' ఎన్నిక

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లాలో గత 25 సంవత్సరాలుగా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ లో అంకితభావంతో కొనసాగుతున్న ప్రముఖ నాయకులు తిప్పని కోటేశ్వర్ కి రాష్ట్ర స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. వారి నిరంతర సేవలను, నిబద్ధతను గుర్తిస్తూ తెలంగాణ డ్రగ్గిస్ట్ అండ్ కెమిస్ట్రీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మృత్యుంజయ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు కొత్తపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సుదీర్ఘ సేవా ప్రస్థానం

గత రెండున్నర దశాబ్దాలుగా ములుగు జిల్లా ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న కోటేశ్వర్ కి ఈ పదవి దక్కడం పట్ల జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యుడి గొంతుకగా నిలుస్తూ, జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ వారికి అండగా ఉంటూ ఆయన చేసిన కృషికి ఈ పదవి ఒక నిదర్శనం.

ధన్యవాదాలు:

తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి తిప్పని కోటేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.



ములుగు జిల్లా అభివృద్ధికి, రాష్ట్రవ్యాప్తంగా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ సంస్థ బలోపేతానికి తన శాయశక్తులా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



శుభాకాంక్షల వెల్లువ

కోటేశ్వర్ గల రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన వార్త తెలియగానే ములుగు జిల్లాలోని పలువురు ప్రముఖులు,అభిమానులు ఆయన ను కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన నాయకత్వం లో జిల్లా మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## మహనీయుల ఆశయాలను తూ.చా. తప్పకుండా పాటించాలి. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05 (పీపుల్స్ న్యూస్) :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం అని, మహనీయుల ఆశాలను నిరంతరం తూచా తప్పకుండా పాటించడమే వారికి మనమిచ్చే గొప్ప గౌరవమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ఆదివారం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి ఉత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సమతవాది, కార్మిక చట్టాల ఆద్యుడు గా దేశానికి చేసిన సేవలను ఆయన చేసిన కృషిని కొనియాడారు.ఆయన ప్రస్థానం భావితరాలకు ఎంతో స్ఫూర్తి గా నిలుస్తుందని తెలిపారు. మహానుభావుల ఆశలను నిరంతరం చిత్తశుద్ధితో పాటిస్తూ వాటి అమలు కోసం కృషి కృషి చేయడం ద్వారానే వారికి నిజమైన కీర్తి ఘటించినట్టు అవుతుందన్నారు.భారతదేశ సామాజిక, రాజకీయ చరిత్రలో అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తిగా,అతి చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి









చరిత్ర సృష్టించారని తెలిపారు.కేంద్ర కార్మిక మంత్రిగా అనేక కార్మిక సంక్షేమ విధానాలకు ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ములుగు మునిసిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పల చంద్రకళ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన కృషిని గుర్తు చేస్తూ వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ముందుకు సాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపాలిటీ చైర్పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, షెడ్యూల్ కులాల అధికారి కొమురయ్య, తాహసిల్దార్ విజయ భాస్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరం యువత క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలి

## పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి, ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్):** నేటి తరం యువత పెడదారి పట్టకుండా క్రీడలపైన ఆసక్తి పెంపొందించుకోవాలని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీ గౌరీ గవర సేవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గవరస్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటీల ముగింపు వేడుకలు లొయోల కాలేజ్ గ్రౌండ్ లో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విచ్చేసి విజేత జట్లకు చేతులమీదుగా ట్రోఫీలు , బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి కూడా పెరుగుతాయన్నారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వాన్ని అలవర్చుతూ యువతను ఆరోగ్యకరమైన, సానుకూల మార్గంలో నడిపిస్తాయని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ,రాష్ట్ర బడ్జెట్ లో క్రీడలను ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని, యువత క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితంలో క్రీడలు భాగం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, బుద్ధ రమణ బాబు,శశిధర్, రామ్ కుమార్, ఆదివిష్ణు, ఆర్గనైజర్లు రాజేష్, సత్యనారాయణ, బాలాజీ, క్రీడ బృందాలు రెడ్ ఛార్జర్స్, గోల్డెన్ నైట్స్,బ్లూ వారియర్స్, టైటాన్స్ ప్లేయర్స్, క్రీడాకారుల తోపాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










# అభివృద్ధి పనుల పేరుతో ప్రజా ధనం దోపిడీ : ఆకుల సతీష్

**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్) :** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పేరుతో ప్రజా ధనం దోపిడీ జరుగుతున్నదని, దీనిపై విజిలెన్స్ విచారణ జరపాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ ఎస్ఎన్‌డీపీ పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని. ఎమ్మెల్యే పాత్రపై వెంటనే విజిలెన్స్ విచారణ జరపాలన్నారు. మొత్తం 9 పనుల్లో ఎస్ఎన్‌డీపీకి సంబంధించిన మూడు ముఖ్యమైన పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, అయినప్పటికీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సన్నిహితుడైన కాంట్రాక్టర్ పి. సుధాకర్‌కు రూ. 84 కోట్ల భారీ చెల్లింపులు జరగడం తీవ్రమైన అవినీతి ఆరోపణలకు కారణమవుతోందన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ప్రభుత్వ నిధులు సరిపోకపోయినా, నిబంధనలను పక్కనబెట్టి కార్పొరేషన్ నుంచి అదనంగా రూ. 30 కోట్లు విడుదల చేయించడం జరిగిందన్నారు. పనులు పూర్తికాకుండానే ఇంత భారీగా చెల్లింపులు చేయించడం వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయో ప్రజలకు స్పష్టంగా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వ్యవహారం మొత్తం ప్రజా ధన దుర్వినియోగానికి, అవినీతి పరిపాలనకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఎస్ఎన్‌డీపీ పనులు పూర్తికాకుండానే కాంట్రాక్టర్‌కు కోట్ల రూపాయలు చెల్లింపులు చేయించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద , కాంట్రాక్టర్ పి. సుధాకర్‌పై తక్షణమే విజిలెన్స్ విచారణ చేపట్టి నిజాలు వెలికి తీయాలన్నారు. లేకపోతే, దీనిపై పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం







| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | Nizampet | PackageXV-a-KGM Enclave to Coca-Cola ( 5 Alignments) in Nizampet Municipal Corporation | 5357.00 | L1- P Sudhakar | 18 | 5546 | 130.00 | |
| 20 | Nizampet | PackageXV-b-Sri Krishnaja Hills to Quinn India in Nizampet Municipal Corporation | 468.00 | L1- P Sudhakar | 12 | 1003 | | |
| 21 | Nizampet | PackageXV-c-Bhavya's Anandam to Lake Ridge Apartment in Nizampet Municipal Corporation | 317.00 | L1- P Sudhakar | 12 | 1021 | Not start | |
| 22 | Nizampet | PackageXV-d-Mondi Kunta to SRR Pride in Nizampet Municipal Corporation | 62.00 | L1- Mohammed Abdul Bari | 9 | 252 | 85.00 | |
| | Totals : | | 8463.00 | | | 11782.0 | | |

Coca-cola
PCC → 240.00
Raft → 120.00

చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, మురళి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్)** :భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం ప్రారంభంలో నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు కలిసి బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలను గుర్తు చేసుకుంటూ పలువురు నేతలు మాట్లాడారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల సాధనలో ఆయన చేసిన కృషి అపారమని, సమానత్వం కోసం ఆయన చూపిన దృక్పథం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఆయన ఆలోచనలు, విలువలు ప్రతి ఒక్కరి జీవితంలో ప్రతిఫలించాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామీణాభివృద్ధి, కార్మిక సంక్షేమం, వ్యవసాయ రంగానికి ఆయన అందించిన సేవలు దేశ నిర్మాణంలో కీలకమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన నిబద్ధత, నిజాయితీ, ప్రజల పట్ల ఉన్న సేవాభావం ప్రతి ప్రజాప్రతినిధి అనుసరించాల్సిన మార్గమని సూచించారు. దేశ స్వాతంత్ర్య సమరంలో ఆయన పోషించిన పాత్ర ఎంతో గొప్పదని, స్వాతంత్ర్యం అనంతరం దేశ అభివృద్ధి దిశగా ఆయన చూపిన మార్గదర్శకత్వం చిరస్మరణీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్న ఇవ్వాలి :ఎమ్మార్పీఎస్



**వనపర్తి,ఏప్రిల్ 5( పీపుల్స్ న్యూస్) :** భారత ఉప ప్రధానమంత్రి, స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి భారతరత్నం కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేశారు. స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ చౌక్ వనపర్తి జిల్లా కేంద్రంలో లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా ఎం ఈ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ, మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంధం నాగరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ప్రజావాగ్దేయకారుడు రాజారాం ప్రకాష్, ఎమ్మార్పీఎస్ సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన రాజకీయ దురంధరుడు, సుదీర్ఘకాలం పార్లమెంట్లో సభ్యుడిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించిన యోధులు బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మెంబర్లు ద్వారపోగు వెంకటేష్, విశ్వంబాబు, మదారి భోజరాజు, మెంటపల్లి రాములు సర్పంచ్, హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ గద్వాల ఆంజనేయులు, ప్రేమ్ కుమార్ ,రాహులు, శ్రీకాంత్ , వీరపాగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తత్వ గ్లోబల్ కాదు..

# గ్లోబెల్స్..!

## ప్రభుత్వ స్థలం కబ్జా చేసి తమదైనట్టు ప్రచారం.!







**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం బాలాజీ లేఅవుట్ సమీపంలోని సర్వే నెంబర్ 127లో సుమారు 2 ఎకరాలు 32 గుంటల ప్రభుత్వ భూమిని తత్వ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.


స్థానికుల సమాచారం ప్రకారం, మొదట ఖాళీగా ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని క్రమంగా ఆక్రమించి, అనంతరం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ



స్థలాన్ని పాఠశాల బస్సుల పార్కింగ్, ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

అయితే ఆసక్తికర విషయం ఏమిటంటే, ప్రభుత్వ అధికారిక రికార్డులు, ఆన్లైన్ భూసమాచార పోర్టళ్లలో ఈ స్థలం ఇప్పటికీ ప్రభుత్వ భూమిగానే నమోదు అయి ఉండగా, స్కూల్ యాజమాన్యం మాత్రం ఆ భూమిని తమదేనని ప్రచారం చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

ఇదిలా ఉండగా, ఇంత పెద్ద స్థాయిలో ఆక్రమణ జరిగినప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు, హైడ్రా విభాగం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు



తావిస్తోంది. “అధికారుల అండ లేకుండా ఇలాంటి కబ్జాలు సాధ్యమా?” అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తే, భవిష్యత్తులో మరిన్ని కబ్జాలకు ఇది దారితీసే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, స్థలంపై సమగ్ర విచారణ జరిపి, కబ్జా నిజమైతే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఆ స్థలంలో ప్రభుత్వ స్కూల్ పెట్టాలి.**

విద్యాసంస్థలు, వైద్యసదుపాయాలు తక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పేద మధ్య తరగతి కుటుంబాలకు సమీపంలో సరైన విద్య, ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల రోజువారీ జీవనంలో కష్టాలు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని సద్వినియోగం చేసుకుని ఒక మోడల్ గవర్నమెంట్ స్కూల్ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మిస్తే ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని అభిప్రాయం వ్యక్తమవుతోంది. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్య అందించడంతో పాటు, అత్యవసర వైద్య సేవలు సమీపంలో లభిస్తే ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు అంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి స్థలాన్ని పరిశీలించి, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములు ప్రజల సంక్షేమానికి వినియోగించబడాలి గానీ నిర్లక్ష్యానికి గురికాకూడదని వారు సూచిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దీనిపై దృష్టి పెట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ భూములు కనుమరుగయ్యే పరిస్థితులు ప్రజలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.**





**అశ్వారావుపేట,ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్) :** పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు,గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి శాఖ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గృహనిర్మాణాలతో పాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు సమయానికి చేరేలా అధికారులు కృషి చేయాలని ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు

# వాడవాడలా జగ్జీవన్ రామ్ జయంతి.




**సనత్ నగర్ : ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్):**భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సనత్ డివిజన్‌లో ఘనంగా నివాళులు అర్పించారు. బీజేపీ దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి జీ.వి. సుమన్ కుమార్, దళిత రత్న అవార్డు గ్రహీత పొలిమేర సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ చౌక్ నెహ్రూ పార్క్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని స్మరించుకున్నారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలోనే నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నరేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు లింగంపల్లి నర్సింగ్ రావు, దయానంద్, కన్నూరి చంద్రకుమార్, శివప్రసాద్, వరప్రసాద్ చారీ, మల్లయ్య, మాధవి, లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం శాంతియుతంగా, ఉత్సాహభరితంగా జరిగింది.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**ఎన్టీఆర్ ఏప్రిల్ 5**జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల న్రా 2 కాలనీలో కాలనీ వాసులు మార్కపూడి బాబు , కనపర్తి సత్యం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఈసమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తమ జీవితాన్ని అంకితం చేసిన మహానుభావులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. వారి ఆశయాలు, సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు.అలాగే సామాజిక న్యాయం, సమానత్వం సాధించడంలో వారి పాత్ర అపూర్వమని పేర్కొన్నారు. ఈ విగ్రహాల ఏర్పాటుతో యువతకు వారి గొప్పతనం తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు.బిఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, కౌన్సిలర్లు నకరికంటి వెంకట్, కర్ల జోజి మరియు నాయకులు గుమ్మా వెంకటేష్, కుంభ కోటి, గుంజ రమేష్, డొక్కా బాబురావు, కంచపోగు కృప స్థానిక నాయకులు, కాలనీ వాసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంకేఎం, ఎమ్ఆర్పి నాయకత్వం కళ్యాణదుర్గం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ గారి జయంతి వేడుకలు.

**శెట్టూరు మండలం ఏప్రిల్ 5.** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నాయకత్వం.. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ వెంకటేష్ మాదిగ, సీనియర్ నాయకులు గోవిందప్ప, ఎస్సి. ఎస్టీ. జె ఏ సి అధ్యక్షులు చెలిమప్ప,ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంజునాథ మాదిగ, కంబదూరు మండల అధ్యక్షుడు ఎం ఎం వెంకటేష్, కుందుర్పి మండల అధ్యక్షులు సురేష్, శెట్టురు మండల అధ్యక్షులు బొచ్చుపల్లి వెంకటేష్, శెట్టురు ఉపాధ్యక్షుడు లక్ష్మంపల్లి వెంకటేష్, పాత లింగ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా పిఠాపురం భాష్యం పాఠశాలలో వార్షికోత్సవ సమ్మేళనం 15 ఏళ్ల విజయ గాథ క్రిస్టల్ జూబ్లీ


**పిఠాపురం** భాష్యం పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ సమ్మేళనం 15 ఏళ్ల విజయ గాథ క్రిస్టల్ జూబ్లీ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకరావు, పిఠాపురం సీఐ జీ. శ్రీనివాస్ విచ్చేసి విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందిం చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కనకారావు మాట్లాడు తూ పిఠాపురంలో పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించి, పాఠశాల ద్వారా శానిటేషన్‌పై ర్యాలీ నిర్వహించాలని సూచించారు.పట్టణ సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, తల్లిదండ్రులు పిల్లలపై మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా,అకాడమిక్ మరియు ఉత్తమ హాజరు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా ఈ విజయవంతమైన కార్యక్రమానికి సహకరించిన చైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు,మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సాకేత్ రామ్ కు ప్రిన్సిపాల్ పి.వేణు,ప్రైమరీ హెచ్.ఎం.అరుణ, కృతజ్ఞతలు తెలిపారు

సోమవారం, ఏప్రిల్ 06, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 6

# కబ్జాదారుల ధైర్యం.. అధికారులేనా..?

## కబ్జారాయుళ్ల వలలో పేద ప్రజలు. - ఒక్కో ప్లాటు 15 లక్షలకు విక్రయం..?





**కుత్బుల్లాపూర్: ఏప్రిల్ 5 (పీపుల్స్ న్యూస్)**

ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేసేంత ధైర్యం ఉన్న ప్రబుద్ధులు వెనుక ఉన్నది రెవెన్యూ అధికారులేనా. ? సాటిలైట్ చిత్రాలలో కాళీ జాగా కనిపించకూడదనే రెవిన్యూ అధికారుల సలహాతోనే కట్టడాలా..? 40 గదులు నిర్మాణం చేసిన ఆ వ్యక్తుల వెనక ఉన్నది అధికారులేనా.. ? అనే ప్రశ్నలకు స్పష్టంగా అవును అనే సమాధానం వినిపిస్తుంది.వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ప్రవేటు వెంచర్లగా మార్చి అమాయక ప్రజలకు విక్రయిస్తున్నప్పటికీ రెవెన్యూ అధికారులు మాత్రం తమకేం తెలియదు అన్నట్లు నటిస్తున్నారు. గాజులరామారంలోని ఓ ముగ్గురు ప్రబుద్ధులు సర్వే నంబర్ 307 లో అక్రమ నిర్మాణాలకు తెగబడ్డారు. ఈజీగా డబ్బులు సంపాదించవచ్చని ఆలోచనతో ప్రభుత్వ ల్యాండ్ ను కబ్జా చేసేందుకు స్కెచ్ ప్రభుత్వానికి భారీ నష్టం చేకూరుస్తున్నారు. ఇలాంటి అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన రెవెన్యూ అధికారులు మాత్రం "మాకు సమాచారం లేదు" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఇదే ప్రాంతంలో అక్రమ నిర్మాణాలను గుర్తించి అధికారులు కూల్చివేసినప్పటికీ, మళ్లీ అదే విధంగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

**ప్రభుత్వ భూముల కబ్జాలు**
**-- అమాయకులే బలికావద్దు**

ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేసి, వాటిని అమాయక ప్రజలకు అమ్మే దందా రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆందోళన వ్యక్తమవుతోంది. చట్టపరంగా కఠిన చర్యలు ఉన్నప్పటికీ, కొందరు అక్రమార్కులు నిర్భయంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, గదులు నిర్మించి, వాటిని ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారు. ఈ ప్రక్రియలో అసలు నష్టపోతున్నది అమాయక ప్రజలేనని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు తెలియకుండా జీవిత పొదుపులతో ఇళ్లు





కొనుగోలు చేసే పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు చివరకు మోసపోయి రోడ్డున పడుతున్నాయి. అక్రమంగా అమ్మకాలు జరిపిన వ్యక్తులు డబ్బులు సొమ్ము చేసుకుని అక్కడి నుంచి తప్పించుకుంటే, కొనుగోలు చేసిన వారే చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రభుత్వ భూములపై నిర్మాణాలు చేయడం నేరమని తెలిసినా, కొందరు ప్రభావవంతుల మద్దతుతో ఈ అక్రమాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా స్థానిక అధికారుల నిర్లక్ష్యం లేదా మౌన సహకారం వల్లే ఈ దందా పెరుగుతోందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిస్థితిని అరికట్టాలంటే కేవలం కూల్చివేతలు సరిపోవని, అక్రమంగా భూములు అమ్మే వారిపై కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారిని చట్టం ముందు నిలబెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, కొనుగోలుదారులు కూడా స్థలం కొనుగోలు చేసే ముందు భూమి పత్రాలను సమగ్రంగా పరిశీలించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి, ఇలాంటి అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటేనే అమాయక ప్రజలు మోసపోవడం నివారించవచ్చు. లేకపోతే ఈ అక్రమ దందా మరింత విస్తరించే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## రాఘవ్ చద్ధాను రహస్య భవనంలో కొట్టారు



ఆమ్ ఆద్మీ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఇప్పుడు తారస్థాయికి చేరుకున్నాయి. పార్టీ ఎంపీ రాఘవ్ చద్దాను రాజ్యసభ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించిన నాటి నుండి మొదలైన ఈ వివాదం, ఇప్పుడు వసూళ్లు, భౌతిక దాడుల ఆరోపణల వరకు వెళ్లింది. తాజాగా ఆప్ హర్యానా మాజీ అధ్యక్షుడు నవీన్ జైహింద్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను దుమారం రేపుతున్నాయి. రాఘవ్ చద్దాను ఢిల్లీ, చండీగఢ్‌లోని ఒక 'రహస్య భవనం'లో బంధించి కొట్టారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. కేజ్రీవాల్ 'రాజ్‌దార్'.. వసూళ్ల డబ్బంతా లండన్‌కు? రాఘవ్ చద్దాను అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత ఆప్తుడైన 'రాజ్‌దార్' (రహస్యాలు తెలిసిన వాడు), 'మాల్‌దార్' (డబ్బున్న వాడు) అని నవీన్ జైహింద్ చెప్పుకొచ్చారు. ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల నుండి భారీ మొత్తంలో వసూలు చేసిన డబ్బు చుట్టూనే ఈ వివాదం అంతా తిరుగుతోందని ఆయన పేర్కొన్నారు. నిజానికి ఆ డబ్బును సింగపూర్‌కు తరలించాల్సి ఉందని.. కానీ రాఘవ్ చద్దా ఆ సొమ్మును ఇంగ్లాండ్‌కు తీసుకెళ్లారని.. ఇదే ఇప్పుడు పార్టీలో పెద్ద గొడవకు కారణం అయిందని జైహింద్ ఆరోపించారు.ఈ డబ్బు వ్యవహారంలో విభేదాలు రావడంతో రాఘవ్ చద్దాపై భౌతిక దాడులు జరిగాయని జైహింద్ పేర్కొన్నారు. మొదట ఢిల్లీలో, ఆ తర్వాత చండీగఢ్‌లోని ఒక రహస్య భవనంలో రాఘవ్ చద్దాను కోడి పుంజులా నిలబెట్టి కొట్టారు. ఇదంతా కేవలం అవినీతి, డబ్బు పంపకాలకు సంబంధించిన గొడవ తప్ప మరొకటి కాదని ఆయన ఘాటుగా విమర్శించారు. అయితే ఈ 'వసూళ్ల' ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పటి వరకు స్పందించలేదు.మరోవైపు తనను పదవి నుంచి తొలగించడంపై రాఘవ్ చద్దా మౌనం వీడారు. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఒక కోఆర్డినేటెడ్ అటాక్‌గా అభివర్ణించారు. సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఒక అబద్ధాన్ని వంద సార్లు చెబితే నిజమని నమ్మే ప్రమాదం ఉందని, స్పందిస్తున్నాను అని చెప్పుకొచ్చారు.

## అమెరికా వైమానిక దాడుల్లో ఇరాన్ సైనిక నేతలు మృతి



**అమెరికా,:** ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దళాలు దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. తాజాగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా భారీ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో ఇరాన్‌కు చెందిన మిలిటరీ అగ్రనేతలు చాలా మంది మరణించారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. ఈ మేరకు ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో ప్రకటన చేశారు."టెహ్రాన్‌పై అమెరికా జరిపిన వైమానిక దాడుల్లో ఇరాన్ సైన్యాన్ని బలహీనంగా, తెలివితక్కువగా నడిపించిన చాలా మంది ఆ దేశ సైనిక లీడర్లు చాలా మంది హతమయ్యారు" అని ట్రంప్ ప్రకటించారు. దీనికి సంబంధించి కొన్ని వీడియోల్ని కూడా ట్రంప్ విడుదల చేశారు. అయితే, మరణించిన మిలిటరీ లీడర్ల వివరాల్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. అయితే, ట్రంప్ ప్రకటనపై ఇరాన్ నుంచి ఎలాంటి స్పందనా లేదు. మరోవైపు ట్రంప్.. హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్‌కు హెచ్చరిక జారీ చేశారు. 48 గంటల్లోగా జలసంధిని తెరవాలని అల్టిమేటమ్ ఇచ్చారు. లేకుంటే ఇరాన్‌పై విరుచుకుపడుతామని ట్రంప్ అన్నారు. ఈ వార్నింగ్ అనంతరం ఇరాన్‌పై అమెరికా దాడులకు దిగింది. మరోవైపు తమ పైలట్‌ను కాపాడుకునేందుకు అమెరికా చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఇరాన్‌లో చిక్కుకున్న పైలట్‌ను అమెరికా రక్షించుకుంది. ఇంకోవైపు ఇరాన్ కూడా దాడులు కొనసాగిస్తోంది. తాజాగా కువైట్‌పై దాడి చేసింది. కువైట్‌లోని షువైఖ్ ఆయిల్ సెక్టార్ కాంప్లక్స్‌పై ఇరాన్ డ్రోన్లో విరుచుకుపడింది.

## అస్సాం, బెంగాల్‌లో బీజేపీదే గెలుపు.. గడ్కరి ధీమా



**న్యూఢిల్లీ:** త్వరలో జరుగనున్న అస్సాం , పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి అన్నారు. సమ్మిళిత అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని, మతపరమైన ఏ గ్రూపులకు వ్యతిరేకం కాదని చెప్పారు.మైనారిటీలు, ఎస్ఐఆర్‌పై. .మైనారిటీలు, ఎస్ఐఆర్‌పై కేంద్రంలోని బీజేపీ వైఖరిపై ఒక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, సమ్మళిత అభివృద్ధే బీజేపీ విధానమని అన్నారు. ప్రగతి, ఐక్యతకు కట్టుబడి పార్టీ పనిచేస్తోందని, మతపరమైన ఏ గ్రూపులకు వ్యతిరేకం కాదని చెప్పారు. ఎస్ఐఆర్ వంటి అంశాల విషయంలో దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుంటుందని తెలిపారు. 'అటు అస్సాం, అటు బెంగాల్‌లో మేము గెలుస్తామనే గట్టి నమ్మకం నాకుంది. ఏదో ఒక మతాన్ని కాకుండా అందర్నీ కలుపుకుని వెళ్లడమే బీజేపీ విధానం. చొరబాటుదారులను మేము వ్యతిరేకి స్తామే కానీ ముస్లింలకు వ్యతిరేకం కాదు' అని గడ్కరి వివరణ ఇచ్చారు.పార్టీ ఎన్నికల ప్రచా రంలో అభివృద్ధి అనేదే ప్రధాన అంశమని, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో అభివృద్ధికి కట్టుబడి పార్టీ పనిచేస్తోందని గడ్కరి చెప్పారు. మౌలిక వసతుల కల్పనలో ప్రధానంగా పెట్టుబడులు పెడుతున్నామని, మరిన్ని ప్రాజెక్టులకు కూడా ప్లానింగ్ చేస్తున్నామని తెలిపారు. అస్సాం సహా ఈశాన్య ప్రాంతాల్లో రూ.5 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలు చేస్తున్నామని, రూ.1.5 లక్షల కోట్ల విలువైన మౌలిక వసతుల ప్రాజెక్టులు ఇప్పటికే పూర్తయ్యాయని, మరో రూ.1.5 నుంచి రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు అమలు దశలో ఉన్నాయని, అదనంలో మరో రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్లాన్ చేస్తున్నామని చెప్పారు. రోడ్లు, హైవేలు, లాజిస్టిక్ వంటి సదుపాయాలతో కెనెక్టివిటీ పెరిగి, ఆయా ప్రాంతాలు ఆర్థికంగా బలపడతాయని అన్నారు. ఈశాన్య ప్రాంతాలు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇదే పరిష్కారమని అన్నారు. చొరబాట్లపై..అక్రమ చొరబాట్లకు తమ పార్టీ వ్యతిరేకమని, ఏ నిర్దిష్ట మతానికి కాదని గడ్కరి స్పష్టం చేశారు. అక్రమ చొరబాట్లను అడ్డుకోకుంటే దేశం ఒక ధర్మశాలగా మారుతుందని గడ్కరి హెచ్చరించారు. పశ్చిమబెంగాల్‌లో రాజకీయ మార్పు కోరుతూ ప్రజల నుంచి మద్దతు పెరుగుతోందని చెప్పారు. ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియపై బెంగాల్ ముఖమంత్రి మమతా బెనర్జీ చేస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ, జాతీయ ప్రయోజనాలే బీజేపీకి ముఖ్యమని అన్నారు. జాతీయ ప్రయోజనాల విషయంలో తాము రాజకీయాలు చేయమని, ఆయా అంశాలను (ఎస్ఐఆర్ వంటి అంశాలు) కేవలం జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే చేపడుతున్నామని చెప్పారు.

## యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయి



**అమెరికా :**పశ్చిమాసియా లో యుద్ధంవల్ల అమెరికా ప్రాధాన్యతలు మారుతున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తంచేశారు. ఇన్నాళ్లు తమకు అమెరికా నుంచి అందిన సైనిక, ఆయుధ సరఫరాను ఆ యుద్ధం కారణంగా తగ్గించి, వాటిని ఇజ్రాయెల్ కు మళ్లిస్తున్నారని వ్యాఖ్యాని ంచారు. ఈ యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే అగ్రరాజ్యం నుంచి తమకు వస్తున్న మద్దతు భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం ఉందన్నారు.రష్యా ప్రయోగిస్తున్న బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకోవడానికి ఇన్నాళ్లు తాము అమెరికా సరఫరా చేసే పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను ఉపయోగించామని జెలెన్‌స్కీ చెప్పారు. ఇప్పుడు వాటి సరఫరా నిలిచిపోవడంతో యుద్ధంలో తీవ్రంగా నష్టపోతున్నామని అన్నారు. తమ ఆయుధ నిల్వలు రోజురోజుకు తగ్గిపోతున్నాయని జెలెన్‌స్కీ వాపోయారు. కొద్దికాలంగా అమెరికా మద్దతు తగ్గుతుండటంతో స్వదేశీ డ్రోన్ల తయారీని పెంచామని చెప్పారు. కాగా డ్రోన్‌లు, క్షిపణుల ఉత్పత్తికి అంతరాయం కలిగించడానికి రష్యా తమ ఇంధన నిల్వలను టార్గెట్ చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు.

## ప్రియుడి సహాయంతో భర్తను చంపించిన భార్య.. ముగ్గురు అరెస్ట్



లక్నో: ఒక మహిళ ఆమె ప్రియుడి మధ్య ఉన్న సంబంధం గురించి భర్తకు తెలిసింది. ఈ నేపథ్యంలో అతడ్ని హత్య చేసేందుకు ప్రియుడికి ఆమె సహకరించింది. సగం కాలిన వ్యక్తి మృతదేహంపై దర్యాప్తు చేసిన పోలీసులు ఆ మహిళతో సహా ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ సంఘటన జరిగింది. ఏప్రిల్ 1న ఆగ్రాలోని సయ్యాన్ ప్రాంతంలో సగం కాలిన మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచా రం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకున్నారు. అయితే ముఖం గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో మృతదేహాన్ని గుర్తించడం పోలీసులకు సవాల్‌గా మారింది. ముంజేతిపై ఉన్న పచ్చబొట్టు ఆధారంగా హతుడి పేరు లోకేంద్ర అని తెలుసుకున్నారు. మరునాడు అతడి అదృశ్యంపై లోకేంద్ర సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మహేంద్ర ప్రజాపతితో కలిసి చివరిసారి అతడు కనిపించినట్లు పేర్కొన్నాడు. కాగా, లోకేంద్ర హత్య కేసు ఛేదించేందుకు ఐదు పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. నేర స్థలం సమీపంలో పడి ఉన్న మద్యం సీసాలు, కొన్ని కాగితపు ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఒక పండ్ల వ్యాపారి వినియోగదారుల కోసం ఆ కాగితపు ముక్కలు ఉపయోగిస్తాడని ఆ ప్రాంతంలోని షాపుల వ్యక్తులు పోలీసులకు చెప్పారు. మద్యం సీసాలపై ఉన్న క్యూఆర్ కోడ్ ఆధారంగా వాటిని ఎక్కడ కొనుగోలు చేశారో తెలుసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్‌ల ద్వారా నిందితులను గుర్తించారు.

## అస్సాం ఎన్నికల్లో బీఫ్ గొడవ: జెన్-జీ అభ్యర్థిపై హిమంత శర్మ నిప్పులు





**అస్సాం :**అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నా కొద్దీ రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ముఖ్యంగా బీఫ్ వినియోగానికి సంబంధించిన వివాదం ఇప్పుడు అధికార బీజేపీ, ప్రతిపక్ష అస్సాం జాతీయ పరిషత్ (ఏజేపీ) గొడవకు కారణం అయింది. సెంట్రల్ గువహటి ఏజేపి అభ్యర్థి కుంకి చౌదరి, ఆమె తల్లి సుజాత గురుంగ్ చౌదరి లక్ష్యంగా ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తీవ్ర విమర్శలు చేశారు. అస్సాం సంస్కృతిలో గోమాంస భక్షణకు తావులేదని స్పష్టం చేశారు.అసలేమిటీ గొడవంటే..?కుంకీ చౌదరి తల్లి పాకిస్థాన్‌కు మద్దతు తెలుపుతూ.. సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారని సీఎం హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. సనాతన భావాలు ఉన్న పరజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. అంతేకాకుండా చౌదరి తల్లి బీఫ్ వినియోగానికి సంబంధించి కూడా అనేక పోస్టులు షేర్ చేశారని.. కొన్ని వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యానించారని అన్నారు. "కుంకీ చౌదరి తల్లి సుజాత గురుంగ్ చౌదరి. ఆమె సిక్కింకు చెందిన మహిళ. దానితో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో బీఫ్ తింటున్న అనేక ఫోటోలను పంచుకున్నారు. ఆమె సనాతన వాదులకు సవాలు విసురుతున్నారు" అని చెబుతూ.. ముఖ్యమంత్రి తన మొబైల్ ఫోన్‌లో ఆమెకు సంబంధించిన ఫోటోను కూడా చూపించారు. చట్టం ఉల్లంఘిస్తే మూడేళ్ల జైలుశిక్ష: సీఎం హెచ్చరికఆపై మీడియాతో మాట్లాడుతూ.. అస్సాంలో గోవుల సంరక్షణ చట్టం అత్యంత కఠినంగా ఉందని గుర్తు చేశారు. "నా విన్నపాన్ని మన్నించి ముస్లిం సోదరులు కూడా ఇప్పుడు గోమాంసానికి బదులు బర్రె మాంసాన్ని తింటున్నారు. కానీ కొందరు కావాలనే గోమాంస సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి గోమాంసం తినే వారిని నేను వదిలి పెట్టను. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తాం. వారు నిజంగానే గోమాంసం తిన్నట్లు నిరూపితమైతే మూడేళ్ల జైలు శిక్ష తప్పదు" అని ఆయన హెచ్చరించారు.మరోవైపు ప్రచారం నిర్వహిస్తున్న కుంకి చౌదరికి చుక్కెదురైంది. శుక్రవారం గువహటిలో ఆమె ర్యాలీ నిర్వహిస్తుండగా.. నిరసనకారులు ఏజేపి గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. ఈ ఉద్రిక్తతకొందరు కావాలనే గోమాంస సంస్కృతిని ప్రోత్సహిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించి గోమాంసం ల మధ్య కుంకి చౌదరి బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు బీజేపీ ఐటీ సెల్ ఏఐ సాంకేతికతను వాడుకుని తప్పుడు వీడియోలను సృష్టిస్తోందని ఆమె మండిపడ్డారు. "బీజేపీ ఇంతగా దిగజారాల్సిన అవసరం ఏముంది? తప్పుడు వీడియోల కోసం కోట్లాది రూపాయలు ఎందుకు ఖర్చు చేస్తున్నారు? ధైర్యముంటే నా ఇంటికి రండి. నేనే నేరుగా స్టేట్‌మెంట్ ఇస్తాను" అని ఆమె సవాల్ విసిరారు.

# విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!



శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

### ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

### బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యంలోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞానం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే.పురాణ పురుషులుగా!

రామాయ ‌ణ, భారత భాగవతంలో సనకసన ందనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావత ారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి.శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

### పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం సనకసనంద తీర్థంగా ప్రసిద్ధి చెందినదని తెలుస్తోంది.భక్తి భావానికి ప్రతీఇలా సనకసనందనాదుల ప్రస్తావనలు హైందవ ధర్మంలో అడుగడుగునా కనిపిస్తాయి. అన్నదమ్ముల అనుబంధానికి, భక్తితో కూడిన జ్ఞానానికి, వైరాగ్య భావనలకు, నిష్కల్మష జీవితానికీ ప్రతీకగా నిలిచే సనకసనందనాదుల గురించి ప్రతి నిత్యం స్మరించుకోవడం వలన అన్నదమ్ముల మధ్య సఖ్యత పెరుగుతుందని, సత్ప్రవర్తన, భగవద్ భక్తి వృద్ధి చెందుతాయని విశ్వాసం. శుభం భూయాత్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.విష్ణు 'జయ విజయు'లకు శాపం ఇచ్చిన సనకసనందనాదులు ఎవరు? వారి చరిత్రలో దాగి ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఇవే!శ్రీ మహావిష్ణువు నివసించే వైకుంఠానికి ద్వార పాలకులుగా ఉన్న జయ విజయులు ఒకానొక సమయంలో కొందరు మహర్షులను వైకుంఠం లోనికి రానివ్వకుండా అడ్డుకుంటారు. అందుకు శిక్షగా వారు రాక్షసులుగా భూలోకం మీద జన్మించాలన్న శాపాన్ని పొందుతారు. వీరిని సంహరించేందుకు శ్రీ మహా విష్ణువు నరసింహునిగా, రామునిగా, కృష్ణునిగా అవతారాలను స్వీకరించాడు. ఇంతకీ ఆ జయ విజయులకు శాపం ఇచ్చి, పరోక్షంగా లోకకళ్యాణానికి కారణమైన వారు మరెవరో కాదు.. సనకసనందనాదులు! ఇంతకీ ఎవరీ సనకసనందనాదులు? వారి చరిత్ర ఏమిటో తెలుసుకుందాం.

### ఎవరీ సనకసనందనాదులు?

చాలామంది సనకసనందనాదులు ఇద్దరనుకుంటారు. నిజానికి వీరు నలుగురు అన్నదమ్ములు. వారి పేర్లు సనక, సనందన, సనత్కుమార, సనత్సుజాతుడు. కొన్ని చోట్ల సనత్సుజాతుని పేరు బదులుగా సనాతన అన్న పేరు కనిపిస్తుంది. ఈ నలుగురు అన్నదమ్ములు బ్రహ్మ మానస పుత్రులు. ప్రాణులను సృష్టించే పనిని ప్రారంభించిన బ్రహ్మదేవుడు, తన పనిలో తోడుగా ఉంటారని తలంచి ఈ నలుగురినీ సృష్టించాడంట!

### బాల్యంలోనే బ్రహ్మజ్ఞానం

బ్రహ్మదేవుని మానసం నుంచి పూర్తి సత్వగుణంతో ఆవిర్భవించిన సనకసనందనాదులు తమ జీవితాలను వైరాగ్యంలోనే గడిపేందుకు సిద్ధపడ్డారు. సనకసనందనాదులు బాల్యంలోనే వేదాలను ఔపోసన పట్టేశారు. బ్రహ్మజ్ఞానం లోని లోతులను దాటేశారు. బ్రహ్మచారులై లోక సంచారం చేస్తూ, తమకు తెలిసిన జ్ఞానాన్ని పంచుతూ ఉండేవారట. నిష్కల్మషమైన మనసు కలిగిన వారు కావడం చేత వీరి శరీరాలు ఎప్పుడూ బాల్యావస్థలో ఉండేవి. అంటే వారు ఎప్పుడూ కౌమార ప్రాయంలోనే ఉండేవారు. కానీ వృద్ధులైన వారికి సైతం ఆధ్యాత్మిక రహస్యాలు అందించగల జ్ఞాన వృద్ధులుగా పేరొందారు. నారదుడు, మార్కండేయుడు వంటి మహారుషులు సైతం వీరి నుంచి బోధను గ్రహించినవారే.పురాణ పురుషులుగా!

రామాయణ, భారత భాగవతంలో సనకసనందనాదుల ప్రస్తావన ఉంటుంది. భాగవత పురాణం ప్రకారం వీరు భగవంతుని లీలావతారాలలో భాగం. రామాయణంలోని ఉత్తరకాండ లో సనకసనందనాదులు రాముని కలుసుకునే సన్నివేశం కనిపిస్తుంది. మహాభారతంలో అయితే జ్ఞాన బోధకులుగా వీరు పలుమార్లు కనిపిస్తారు. ఇలా సనకసనందనాదులు గురించి పురాణాలలో ఏవో ఒక ప్రస్తావనలు కనిపిస్తూనే ఉంటాయి.శివునికి పరీక్ష పెట్టిన సనకసనందనాదులుఅటు విష్ణు సంబంధమైన సాహిత్యంలోనూ, ఇటు శైవ సాహిత్యంలోనూ వీరి గురించి ఏవో ఒక గాథలు వినిపిస్తూనే ఉంటాయి. శివుడు దక్షిణామూర్తి గా అవతరించినప్పుడు, ఆయన జ్ఞానాన్ని పరీక్షించ దలచిన సనకసనందనాదులు అనేక క్లిష్టమైన ప్రశ్నలు వేశారట. కానీ పరమేశ్వరుడు వాటన్నింటినీ అలవోకగా జవాబు నివ్వడంతో సనకసనందాదులు వినమ్రతగా తమ ఓటమిని అంగీకరించారట.

పుణ్య క్షేత్రాలతో ముడిపడిన వైనం

మన దేశంలో పుణ్యక్షేత్రాలకు సంబంధించిన స్థల పురాణాలలో కూడా సనకసనందనాదుల తో ముడిపడిన కథలు ఎన్నో కనిపిస్తాయి. సనకసనందనాదులు పరమేశ్వరునికి పూజలు నిర్వహించుకునేందుకు వీలుగా వారి తండ్రి బ్రహ్మదేవుడు మానస సరోవరాన్ని సృష్టించాడని ఓ గాథ ప్రచారంలో ఉంది. అలాగే వీరు కొన్నాళ్లు తిరుమలలో తపస్సు చేసుకున్నారని, వారు తపస్సు ఆచరించిన ప్రదేశం

# పవర్‌ఫుల్ కషాయం మావ.. ఉదయాన్నే తాగితే ఆ సమస్యలన్నీ మటుమాయమే..

జామ చెట్టు భారతీయ సంస్కృతిలో ఒక అమృత ఫలంగా ప్రసిద్ధి చెందింది. దీనిని సంస్కృతంలో అమృత ఫలం అని కూడా పిలుస్తారు. జామ మొక్క ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. కేవలం పండ్లు మాత్రమే కాకుండా, దీని ఆకులు, బెరడు, వేర్లు కూడా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. జామను బొటానికల్‌గా సిడియం గ్వాజావా అని అంటారు. ఇది మెర్టేసి కుటుంబానికి చెందిన వృక్షం. జామ ఆకుల్లోని యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషజామ ఆకులు గా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోయం వంటి పోషకాలతో నిండిన సహజ ఔషధం ఎన్నో సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తాయి. ఇవి మధుమేహాన్ని నియంత్రించడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో, అతిసారం (డయేరియా) తగ్గించడంలో, కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తాయని పేర్కొంటున్నారు ఆయుర్వేద నిపుణులు..జామ -- ఆరోగ్యానికి చిరునామా అని చెప్పొచ్చంటున్నారు. జామ చెట్లు భారతదేశంలో ముఖ్యంగా ఉష్ణమండల, ఉప ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగుతాయి. ఇప్పుడు.. అన్ని ప్రాంతాల్లోనూ ఏడాది పొడువునా తక్కువ ధరకే లభిస్తున్నాయి.. జామ ఉపయోగించి.. ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు..ముఖ్యంగా జామ ఆకులు విరేచనాలు, దంత నొప్పులు వంటి సమస్యలకు ఆయుర్వేదం ప్రకారం, జామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోని ఇన్ఫెక్షన్లను తగ్గించి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. విరేచనాలను తగ్గించేందుకు ఒక పిడికెడు జామ ఆకులను 100 మిల్లీలీటర్ల నీటిలో వేసి 25 మిల్లీలీటర్ల వరకు మరిగించి కషాయం చేసుకుని తజామ ఆకులు శోధనివారణిగా, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలతో పేగులోగవచ్చు.దంత నొప్పికి కొన్ని జామ ఆకులను నమిలి, ఆ పేస్ట్‌ను నొప్పి ఉన్న పంటిపై ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల్లోని యాంటీ ప్లేక్ గుణాలు నోటి ఆరోగ్యానికి తోడ్పడతాయి.జామ ఆకులకి యాంటీ ప్లేక్ లక్షణాలు.. ఇది నోట్లో ఉండే హానికరమైన బ్యాక్టీరియాను నాశనం చేసి, దంతాల మీద పేరుకుపోయే ప్లేక్‌ను తగ్గిస్తుంది. దీనితో దంత నొప్పి, నోటి సంబంధిత సమస్యలు తగ్గుతాయి.జామాకుల కాషాయం.. మధుమేహంలో మంచిగా పనిచేస్తుం ది. షుగర్ ను కంట్రోల్ ఉంచుత ుంది. అంతేకాకుండా.. కొలెస్ట్రాల్ తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో.. రోగనిరోధక శక్తిని పెంచడంలో పనిచేస్తుంది.ఈ అద్భుమైన జామ మొక్క, ఆకులను మనం ఉపయోగించు కుని ప్రయోజనాలను పొందవచ్చని పేర్కొం టున్నారు ఆయుర్వేద నిపుణులు.. దీనికోసం ఉదయాన్నే పరగడుపున ఆకుల కాషాయాన్ని తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు. అయితే.. ఏమైనా సమస్యలతో బాధపడుత ుంటే.. జామాకుల కాషాయం ఉపయోగించే ముందు వైద్య నిపుణులను సంప్రదించండి..

# రాయల్ ఎన్‌ఫీల్డ్ నుంచి కొత్త మోడల్? వస్తోంది- కంపెనీ వదిలిన టీజర్ చూశారా?




మోటార్‌సైకిల్ తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ తన అప్డేటెడ్ "2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450" మోడల్‌ను మార్చి 27న భారత మార్కెట్లో విడుదల చేయనుంది. ఈ అప్డేటెడ్ మోటార్‌సైకిల్‌లో కొత్త ఎలక్ట్రానిక్ ఫీచర్లను పొందుపరుస్తారని, ఇది దాని ప్రజాదరణను మరింత పెంచడంలో సహాయపడుతుందని భావిస్తున్నారు.ఫీచర్ల పరంగా చూస్తే, కంపెనీ క్రూయిజ్ కంట్రోల్ అండ్ ట్రాక్షన్ కంట్రోల్ వంటి ఎలిమెంట్?లను కూడా చేర్చవచ్చు. తద్వారా ఈ రోడ్‌స్టర్ సుదూర ప్రయాణాలకు మరింత సామర్థ్యాన్ని జోడించవచ్చు. ఇంకా ఈ మోటార్‌సైకిల్‌లో క్విక్‌షిఫ్టర్‌ను కూడా అమర్చవచ్చు. ఇది క్లచ్ లేకుండా గేర్లు మార్చడానికి వీలు కల్పిస్తూ, రోజువారీ ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తుంది.
ప్రయాణ సౌకర్యంపై ప్రత్యేక దృష్టి: మోటార్‌సైకిల్ వెనుక సస్పెన్షన్‌కు చేసే మార్పులు, ముఖ్యంగా గరుకుగా లేదా ఎగుడుదిగుడుగా ఉన్న రోడ్లపై, ప్రయాణ నాణ్యతను గణనీయంగా మెరుగుపరుస్తాయి. అంతేకాకుండా మరింత కచ్చితమైన హ్యాండ్లింగ్, మెరుగైన ఫీడ్‌బ్యాక్‌ను అందించే లక్ష్యంతో, అప్డేటెడ్ హ్యాండిల్‌బార్‌లు లేదా అప్‌సైడ్-డౌన్ ఫోర్క్‌లను చేర్చడం ద్వారా ముందు సస్పెన్షన్ సెటప్‌లో కూడా సర్దుబాట్లు చేయవచ్చు!ఈ మోటార్‌సైకిల్ మొత్తం హార్డ్‌వేర్ లేఅవుట్ మారకుండా ఉంటుందని అంచనా. అయినప్పటికీ, దీనికి మరింత రోడ్-ఫోకస్డ్ టైర్లను అమర్చవచ్చు. ఈ బైక్ 17-అంగుళాల అల్లాయ్ వీల్స్‌ను ఉపయోగించడం -పర్పస్ సెటప్‌తో పోలిస్తే కొత్త టైర్లు తారు రోడ్లపై మెరుగైన పట్టు, స్థిరత్వాన్ని అందించగలవు.
ఇంజిన్, హార్డ్‌వేర్: యాంత్రికంగా, 2026 రాయల్ ఎన్‌ఫీల్డ్ గెరిల్లా 450లో ఎలాంటి మార్పులు ఉండవు. ఇది అదే 452ఎషె, సింగిల్-సిలిండర్, లిక్విడ్-కూల్డ్ ఇంజిన్‌ను ఉపయోగిస్తుంది. ఈ ఇంజిన్ 8,000 తీజూఎ వద్ద 39.5 ఎష్ట్రజూ శక్తిని, 5,500 తీజూఎ వద్ద 40 చీఎ టార్క్‌ను అందిస్తుంది. ఇది 6-స్పీడ్ గేర్‌బాక్స్?తో వస్తుంది.ఈ ఇంజిన్?ను స్టీల్ ట్విన్-స్పార్ ఫ్రేమ్‌లో అమరి ఉంటుంది, దీనికి ముందువైపు టెలిస్కోపిక్ ఫోర్కులు, వెనుకవైపు ప్రీలోడ్-అడ్జస్టబుల్ మోనోషాక్ సపోర్ట్‌గా ఉంటాయి. బ్రేకింగ్ కోసం, రెండు చక్రాలపై డిస్క్ బ్రేకులు ఉంటాయి. ఈ రెండింటికీ డ్యూయల్-ఛానల్‌చాదీూ సపోర్ట్ ఉంటుంది.
ధర ఎంత ఉండొచ్చు?: ధర విషయానికి వస్తే, ఈ రోడ్‌స్టర్ బైక్ అధికారిక ధర దాని ఆవిష్కరణ సమయంలోనే వెల్లడికానుంది. అయితే, ప్రస్తుత మోడల్ ఎక్స్-షోరూమ్ ధరరూ. 2.56 లక్షలతో పోలిస్తే, ఈ అప్డేటెడ్ మోడల్ ధర సుమారు రూ. 5,000 నుంచి రూ. 7,000 వరకు అధికంగా ఉండవచ్చు.

# తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా అసలు పురాణాలు చెప్పే నిజం ఏంటి?



హిందూ సంప్రదాయంలో పూజలకు, వ్రతాలకు ఎంత గొప్ప స్థానం ఉందో తీర్థయాత్రలకు కూడా అంతే గొప్ప స్థానముంది. తీర్థయాత్రల వల్ల పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తీర్థయాత్రలు చేయాలని పురాణాలు చెబుతున్నాయి. పురాణ పురుషులెందరో తీర్థయాత్రల వలన ముక్తి పొందారని తెలుస్తోంది. ఈ సందర్భంగా తీర్థయాత్రలు ఎందుకు చేయాలి? తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా? అనే ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### తీర్థయాత్రలు ఎవరు చేయాలి?

సాధారణంగా క్షేత్ర దర్శనం అనేది వయసుమళ్లిన వాళ్లు మాత్రమే చేయాలని అనుకుంటూ ఉంటారు. నిజానికి పుణ్య తీర్థాలు వయసులో ఉండగానే దర్శించాలి. ఆ జ్ఞాపకాలు పంచే అనుభూతిని వయసుమళ్లిన తరువాత అనుభవించాలి. వయసు మళ్లిన తరువాత కావాల్సినంత సమయం ఉంటుంది కానీ శరీరం సహకరించకపోవచ్చు. ఒంట్లో సత్తువ ఉన్నప్పుడు దివ్య క్షేత్రాలు దర్శిస్తూ పుణ్యం సంపాదించుకోవాలి.

### తీర్థయాత్రలు ఆవశ్యకత

సర్వాంతర్యామి అయిన భగవంతుని వెదుక్కుంటూ అంతంత దూరాలు వెళ్లడం అవసరమా? అనుకునేవారు లేకపోలేదు. దేవుడు అడుగడుగునా వున్నాడు నిజమే కానీ పుణ్య క్షేత్రాలకు స్థల మహాత్మ్యం ఉంటుంది. దేవతలు, ఋషులు, మహా పురుషుల పాద ధూళితో ఆ ప్రదేశాలు మరింత పవిత్రమమై ఉంటాయి. అక్కడి నీరు ఎన్నో ఔషధ గుణాలు సంతరించుకుని ఉంటుంది. అందుకే పుణ్యక్షేత్రాల సందర్శనకు భారతీయ సంప్రదాయం పెద్ద పీట వేసింది.

### పురాణ పురుషులు చేసిన తీర్థయాత్రలు

వనవాసం సమయంలో పాండవులు శ్రీకృష్ణుని ఆదేశం మేరకు అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించినట్లుగా మహా భారతంలో వివరించి ఉంది. అలాగే పరశురాముడు, ఇతర పురాణ పురుషులు, మహర్షులు ఎందరో తీర్థయాత్రలు చేసి ముక్తిని పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీరాముడు కూడా రావణ సంహారం తరువాత బ్రహ్మహత్యా దోషం పోగొట్టుకోవడానికి అనేక తీర్థయాత్రలు చేసినట్లుగా తెలుస్తోంది. సాక్షాత్తు పరమశివుడే బ్రహ్మ శిరస్సు ఖండించిన పాపాన్ని పోగొట్టుకోవడానికి బ్రహ్మ కపాలం చేత ధరించి అనేక పుణ్యక్షేత్రాలు దర్శించినట్లుగా శివపురాణంలో వివరించి ఉంది. మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధానికి ముందు బలరాముడు కూడా తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా వివరించి ఉంది.

### చరిత్ర చెప్పిన సత్యం

ఇలా మన పురాణాలు, ఇతిహాసాల్లో తీర్థయాత్రలు చేస్తూ మోక్షాన్ని పొందిన వారు అనేకమంది కనిపిస్తారు. రామాయణంలో అంధులైన తన తల్లిదండ్రులను కావడిలో మోసుకుని వెళ్తూ తీర్థయాత్రలు చేయించిన శ్రవణ కుమారుని కథ మనందరికీ తెలిసిందే! అలాగే మనుచరిత్రలో సిద్ధుడు తీర్థయాత్రలు చేసి కేదారేశుని, హింగులాంబిక దేవిని దర్శించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇలా తీర్థయాత్రలతో ముక్తి పొందిన వారి గురించి మన పురాణేతిహాసాలు వివరిస్తున్నాయి.

### పుణ్యం - పురుషార్థం

ఆధ్యాత్మిక చింతన పెంచే తీర్థయాత్రలు పుణ్యపురుషార్థాల సాధనకు సోపానాలు. యాత్రల ద్వారా పుణ్యం లభిస్తుందన్న విషయం తెలిసిందే! అయితే పురుషార్థం అంటే ఏమిటి? వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానాలు, ఆ ప్రాంతాల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలుగుతుంది. అంతేకాదు తీర్థయాత్రలు చేసే సమయంలో ఇతర యాత్రికులతో కలిసిమెలిసి ఉండడం వలన సామాజిక సంబంధాలు కూడా మెరుగు పడతాయి. దీనినే పురుషార్థం అంటారు.

### పఠనం, శ్రవణం కూడా మోక్ష కారకము!

తీర్థక్షేత్రాలను దర్శించడం మాత్రమే కాదు వాటి గురించిన విశేషాలు చదవడం, ఇతరులకు ఆ వివరాలు వివరించి చెప్పడం, ఇతరుల ద్వారా క్షేత్ర మహత్యాన్ని వినడం వంటివి కూడా మోక్ష కారకలే అని శాస్త్రం చెబుతోంది.

### దర్శనీయ స్థలాలు

ఇక మన దేశంలో తీర్థయాత్రలు గా భావించే పుణ్య ప్రదేశాలు అనేకం ఉన్నాయి. అలాంటి దర్శనీయ స్థలాల్లో ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, పంచారామాలు, చార్ ధామ్, పంచభూత క్షేత్రాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరు సప్త మోక్ష ధామాలుగా ప్రసిద్ధి చెందిన అయోధ్య, మథుర, కంచి, మాయ, అవంతి, కాశీ, ద్వారకా అనే సప్త మోక్ష క్షేత్రాలను తప్పకుండా దర్శించాలని అంటారు.

### తీర్థయాత్రల్లో ఎలా మెలగాలి?

పుణ్యం కోసం చేసే తీర్థయాత్రలలో ఎలా నడుచుకోవాలో మన ధర్మశాస్త్రం చెప్పింది. తీర్థయాత్రలు చేసే సమయంలో అసూయ, ద్వేషం, అసత్యం అనే దుర్గుణాలను విడిచి పెట్టాలి. శక్తికొద్దీ దానధర్మాలు లభిస్తాయి. అదే ముక్తిమార్గం.

### శుభం భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. న్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## సిద్దిపేట పోలీస్ మిత్ర ఉచిత ఉద్యోగ మెగా జాబ్ మేళా




**రాయపోల్, 05 ఏప్రిల్ :**సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సిపి రష్మీ పెరుమాళ్ నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు గాను త్వరలో నిర్వహించనున్న ఉద్యోగమిత్ర కార్యక్రమంలో రాయపోలు మండల కేంద్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఇందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సంబంధించిన లింకులని ఇప్పటికే అన్ని గ్రామాల వాట్సాప్ గ్రూప్ లలో పంపించామని ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగులు వినియోగించుకోవాలని రాయపోల్ ఎస్సై మానస తెలిపారు...

## బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగింపు





**గంభీరావుపేట / :** గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలు చివరి రోజున స్వామివారికి శేష హోమం మహా పూర్ణాహుతి. ద్వాదశరదాన బలికరణం దేవత ఉద్వాసనం. గ్రామ బలి ధ్వజ అవరోహణం సాయంకాలం స్వామివారికి సప్తవరణాలు ఏకాంతసేవ కార్యక్రమాలు కనుల పండుగగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సా గౌడ్ మాట్లాడుతూ, శ్రీ సీతారామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల కు చుట్టుపక్కల జిల్లాల నుండి రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యే స్వామివారిని దర్శించుకుని ఆ స్వామి కృప కటాక్షాలతో , ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో చల్లగా ఉండేలా చూడాలని అని అన్నారు శ్రీ రాముని దర్శించుకుంటే కోరిన కోరికలు తీర్చే కోదండరాముడని అన్నారు. ఈ ప్రభుత్వ వాళ్లను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆ శ్రీరాముని కటాక్షం ఉండాలని అన్నారు ఈ ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సా గౌడ్. కలకుంట్ల కిషన్ రావు. చేపూరి కిషన్. మాణిక్యరావ్.దేవదాస్. గిరి. కిషన్ రావు శ్రీనివాస్ వెంకట్రాజ్యం శేఖర్ రెడ్డి. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రథోత్సవం భక్తులకు మజ్జిగ వితరణ సాహెబ్ గారి దేవదాస్ గౌడ్



**గంభరావుపేట గంభీరావుపేట :** మండల కేంద్రంలో శ్రీ సీతారామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవ మూర్తులను రథోత్సవం పై ఆశీనులై స్వామివారిని దర్శించుకునేందుకు ఇతర జిల్లాలతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనగా వారికి హెచ్ పీ గ్యాస్ నిర్వాహకులు శివాలయ చైర్మన్ సాహెబ్ గారి దేవదాస్ గౌడ్ వచ్చిన భక్తులకు మంచినీరు పంపించేశారు. ప్రతి ఏటా రథోత్సవం గరుడ సేవ రథోత్సవం నాడు భక్తులకు మజ్జిగ వితరణ చేస్తానని తెలిపారు ఈ సీతారాముల స్వామి అనుగ్రహం ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు అన్నారు

# 317 జి.ఓ బాధితుల మౌన శాంతి నిరసన ర్యాలీ










**హుస్నాబాద్ ఏప్రిల్ 05 :**సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో జీవో 317 బాధితులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆదివారం మౌన శాంతి నిరసన ర్యాలీ నిర్వహించారు. హుస్నాబాద్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకుని వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ, జీవో 317 అమలుతో స్థానికతను పరిగణనలోకి తీసుకోకుండా సీనియార్టీ ఆధారంగా బదిలీలు జరిగాయని, దీని వల్ల అనేక మంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హామీల్లో భాగంగా ప్రభుత్వం 48 గంటల్లో సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా, రెండున్నర సంవత్సరాలు గడిచినా పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు.
ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సిఫార్సుల మేరకు జీవో 190 ద్వారా తాత్కాలిక డిప్యూటేషన్ల కోసం ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఇప్పటికీ ఉత్తర్వులు జారీ కాలేదని అన్నారు. శాసనసభలో సమస్య పరిష్కారమైందని చెప్పడం వాస్తవానికి విరుద్ధమని పేర్కొన్నారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఆరు పేజీల వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమ సమస్యలకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. నాలుగున్నర సంవత్సరాలుగా 317 జీవో తో ఇతర జిల్లాల్లో పోస్టింగులు ఇవ్వడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నామని ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం 3 గంటలకే లేచి ఇతర జిల్లాల్లోని దూరప్రాంతాలకు విధులకు వెళ్లి రాత్రి వరకు ఇంటికి రావాల్సి వస్తుందన్నారు. నాలుగున్నర ఏళ్లుగా బంధువుల వివాహాది శుభకార్యాలకు కూడా వెళ్లడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమకు న్యాయం జరుగుతుందని గెలిపించుకున్నామని, కానీ ఇప్పటివరకు ఎన్నిసార్లు ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసిన తమ సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి తమ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు.ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన "ప్రభుత్వ ఉద్యోగులు బదిలీల కోసం రావద్దు" అనే ఫ్లెక్సీని వెంటనే తొలగించాలి.జీవో 190 ప్రకారం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులకు తక్షణమే తాత్కాలిక డిప్యూటేషన్ ఉత్తర్వులు ఇవ్వాలి.జీవో 317 బాధితులందరికీ, ముఖ్యంగా స్పౌజ్ కేసులకు పరిష్కారం చూపాలని కోరుతూ ప్రధానంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయులు బూట్ల రాజమల్లయ్య, టి. వసంత, ఎండి సాజిద్ హుస్సేన్, ఎండి తాజ్ పాషా, బండి సారయ్య, బి. రాజవ్వ, గాజుల రమేష్, ఐల బాలకిషన్, వంగ రాజిరెడ్డి, జేబున్నిసా బేగం, వెల్దండి శోభ, జి .దత్తాద్రి, సిహెచ్, రాధిక ,వి. శ్రీనివాస్, బి. శ్రీలత, పబ్బ వంశీధర్, ఎండి. రాజ మహమ్మద్, ఎస్. అజయ్ కుమార్, కే .శ్రీనివాస్,బి. వినీత్, డి .పుష్పలత, బూర్ల శ్రీలత, ఈ. తిరుపతి, సుద్దాల జ్యోతి, వి. శ్రీనివాస్, సిహెచ్ .రాధిక, బి. శ్రీనివాస్ ,కే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించే యోగాసనాలు ఇవి.. గుండెకు ఎంతో మేలు చేస్తాయి..

సాధారణంగా 30 ఏళ్ల వయస్సులోకి అడుగుపెట్టిన తర్వాత శరీరంలో మెటాబాలిజం, జీవనశైలి, ఒత్తిడి స్థాయిల్లో మార్పులు కనిపించడం సహజం. దీర్ఘకాలం పని చేయడం, శారీరక చలనం తగ్గిపోవడం, అసమతుల్య ఆహారపు అలవాట్ల వంటివి క్రమంగా కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచే అవకాశం ఉంది. అధిక కొలెస్ట్రాల్‌ను వైద్యపరంగా హైపర్‌కొలెస్ట్రోలేమియా అని పిలుస్తారు. ఇది నియంత్రణలో లేకపోతే గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. సమతుల్య ఆహారం, క్రమమైన వ్యాయామంతో పాటు యోగాను కూడా రోజువారీ జీవితంలో చేర్చుకోవడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు. యూరోపియన్ జర్నల్ ఆఫ్ ప్రివెంటివ్ కార్డియాలజీలో ప్రచురితమైన సమీక్షా అధ్యయనం ప్రకారం యోగా సాధన చేయడం వల్ల (చెడుకొలెస్ట్రాల్), ఎణూ (మంచి కొలెస్ట్రాల్), రక్తపోటు స్థాయిలు మెరుగుపడినట్లు వెల్లడైంది.
భుజంగాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం..కొన్ని యోగా ఆసనాలు రక్తప్రసరణను మెరుగుపరచడం, జీర్ణక్రియను ఉత్తేజించడం, మెటబాలిక్ ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. కనుక కొలెస్ట్రాల్‌ను సహజంగా నియంత్రించడంలో ఉపయోగపడే ఆరు సులభమైన యోగా ఆసనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. భుజంగాసనం (కోబ్రా పోజ్) న్యూరోఎండోక్రైన్ వ్యవస్థపై ప్రభావం చూపి గ్లూకోజ్, లిపిడ్ మెటాబాలిజాన్ని మెరుగుపరచవచ్చని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ యోగా అధ్యయనం సూచిస్తోంది. ఈ ఆసనాన్ని చేయాలంటే పొట్టపై పడుకుని, చేతులను భుజాల దగ్గర ఉంచాలి. మెల్లగా ఛాతిని పైకి ఎత్తుతూ, మోచేతులను కొంచెం వంచి భుజాలను రిలాక్స్‌గా ఉంచాలి. కొన్ని శ్వాసల పాటు ఈ స్థితిలో ఉండి తిరిగి ప్రారంభ స్థితికి రావాలి. ఈ ఆసనం రక్తప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అర్ధ మత్స్యేంద్రాసనం కూర్చుని చేసే మలుపు



ఆసనం. ఇది పొట్టలోని అవయవాలను మసాజ్ చేస్తూ జీర్ణక్రియను, మెటబాలిజాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కాళ్లను చాపి కూర్చుని ఒక కాలును వంచి ఎదురు తొడ బయట ఉంచాలి. తరువాత శరీరాన్ని వంచిన కాలి వైపు తిప్పుతూ వెన్నును నిటారుగా ఉంచాలి. దీన్ని క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల అంతర్గత అవయవాల పనితీరు మెరుగుపడుతుంది.ధనురాసనం, సర్వాంగాసనం. .ధనురాసనం చేయడం ద్వారా శరీరం విల్లు ఆకారంలో ఉంట ుంది. ఈ ఆసనంలో ఛాతి, కాళ్లను పైకి ఎత్తి చేతులతో కాళ్లను పట్టుకోవాలి. ఇది శరీర ముందుభాగాన్ని పూర్తిగా స్ట్రెచ్ చేస్తూ జీర్ణ అవయవాలను ఉత్తేజిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడటం ద్వారా పరోక్షంగా కొలెస్ట్రాల్ నియంత్రణకు సహాయపడుతుంది. సేతు బంధాసనం (బ్రిడ్జ్ పోజ్) ఛాతిని విప్పి రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. వెన్నుపై పడుకుని మోకాళ్లు వంచి పాదాలను నేలపై ఉంచాలి. తరువాత నడుమును పైకి ఎత్తుతూ పాదాలు, భుజాలపై ఒత్తిడి పెట్టాలి. కొన్ని శ్వాసల పాటు ఈ స్థితిలో ఉండాలి. ఈ ఆసనం వెన్ను బలాన్ని పెంచి గుండె ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. సర్వాంగాసనం థైరాయిడ్ గ్రంధిని ఉత్తేజింపజేసి రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ ఆసనంలో శరీరాన్ని భుజాలపై నిలబెట్టి కాళ్లను పైకి ఎత్తాలి. మొదటిసారి చేసే వారు నిపుణుల పర్యవేక్షణలో చేయడం మంచిది. పశ్చిమోత్తానాసనం ముందుకు వంగే ఆసనం. ఇది వెన్ను, హ్యామ్‌స్ట్రింగ్స్, వెన్నెముకను స్ట్రెచ్ చేస్తూ పొట్టపై మృదువైన ఒత్తిడి కలిగిస్తుంది. కాళ్లను చాపి కూర్చుని మెల్లగా ముందుకు వంగి పాదాలను అందుకునేలా ప్రయత్నించాలి. ఈ ఆసనం జీర్ణక్రియను మెరుగుపరచి మెటబాలిజాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతు ంది.ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం..యోగా ద్వారా కొలెస్ట్రాల్ నియంత్రణ సాధ్యమైనప్పటికీ ఇది ఆరోగ్యకర జీవనశైలితో కలిపి పాటించినప్పుడు ఉత్తమ ఫలితాలను ఇస్తుంది. ఫైబర్, పూర్తి ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించవచ్చు. క్రమమైన శారీరక చలనం, సరిపడా నిద్ర, ఒత్తిడి నియంత్రణ కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ప్రాసెస్డ్ ఫుడ్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ అధికంగా తీసుకోవడం తగ్గించడం గుండె ఆం ోగ్యానికి మేలు చేస్తుంది. 30 ఏళ్ల తర్వాత జీవనశైలి మార్పులు, మెటబాలిజం మార్పుల కారణంగా కొలెస్ట్రాల్ స్థాయిలు నిశ్శబ్దంగా పెరుగుతాయి. కాబట్టి సులభమైన యోగా ఆసనాలను రోజువారీ జీవితంలో చేర్చుకోవడం ద్వారా రక్తప్ర సరణ, జీర్ణక్రియ, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. సరైన ఆహారం, క్రమమైన వ్యాయామంతోపాటు యోగా సాధన చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం సాధ్యమవుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# కాఫీ మేకర్‌ను వాడుతున్నారా.. ఇలా శుభ్రం చేస్తే ఎక్కువ రోజులు పనిచేస్తుంది..

చాలా మంది ఎంతో ఇష్టంగా ఉపయోగించే కాఫీ మేకర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోతే అది త్వరగా తన ఆకర్షణను కోల్పోతుంది. కాలక్రమేణా నీటిలో ఉండే ఖనిజాల అవశేషాలు, కాఫీ గింజల నుంచి మిగిలే ఆయిల్స్, అలాగే రోజువారీ దుమ్ము వంటివి అన్ని కలిసి కాఫీ రుచిపై ప్రభావం చూపుతాయి. కాఫీ మేకర్‌ను పూర్తిగా శు భ్రం చేయడం వల్ల కేవలం రుచి మెరుగుపడటమే కాదు, యంత్రం పనితీరుతో పాటు కాలం కూడా పెరుగుతుంది. ముఖ్యంగా ఇంట్లోనే తక్కువ ఖర్చుతో, సులభంగా, తక్కువ సమయంలో దీన్ని శుభ్రం చేసుకోవచ్చు. కొద్దిపాటి గృహోపయోగ వస్తువులతోనే కాఫీ మేకర్‌ను మళ్లీ కొత్తగా మార్చుకోవచ్చు.
సరిగ్గా శుభ్రం చేయకపోతే రుచి మారుతుంది..కాఫీ రుచి బాగానే ఉందని అనిపించినా, లోపల కనిపించని చోట్ల మురికి మెల్లగా పేరుకుపోతూనే ఉంటుంది. ఈ అవశేషాలు బ్యాక్టీరియా పెరుగుదలకు దారితీస్తాయి, కాఫీ తయారీ ప్రక్రియను నెమ్మదింపజేస్తాయి, కాలక్రమంలో రుచిని కూడా మార్చేస్తాయి. క్రమం తప్పకుండా శుభ్రం చేయడం వల్ల ప్రతి కప్పు కాఫీ తాజాగా, సమృద్ధిగా రుచిస్తుంది. అలాగే ఖనిజాల పొరలు ఏర్పడటం వల్ల యంత్రం పనితీరు దెబ్బతినకుండా కాపాడుతుంది. కనుక మొదటగా కాఫీ మేకర్‌లో మిగిలిపోయిన కాఫీని పూర్తిగా తీసేసి, కారాఫ్‌ను (కాఫీ గ్లాస్ పాత్ర) వెచ్చని నీటితో బాగా కడగాలి. ఇలా చేయడం వల్ల గ్లాస్‌కు అతుక్కుపోయిన కాఫీ పొడి, ఆయిల్స్ తొలగిపోతాయి. ఈ మొదటి దశ తర్వాతి శుభ్రపరిచే ప్రక్రియ మరింత సమర్థవంతంగా ఉండేలా చేస్తుంది. పాత అవశేషాలు క్లీనింగ్ ద్రావణంలో కలవకుండా నివారించడంలో ఇది కీలకంగా పనిచేస్తుంది.వెనిగర్‌తో శుభ్రం చేస్తే..తర్వాత సమాన మోతాదులో తెల్ల వెనిగర్ (వెనిగర్), నీటిని కలిపి సహజమైన శుభ్రపరిచే ద్రావణాన్ని తయారు చేయాలి. వెనిగర్‌లో ఉన్న గుణాలు ఖనిజాల పేరుకుపోయిన పొరలను కరిగించడంలో సహాయపడటంతోపాటు యంత్రంలోని భాగాలను శుభ్రపరుస్తాయి. హానికరమైన రసాయనాలు ఉపయోగించకుండా ఇది సురక్షితంగా, సమర్థవంతంగా పనిచేస్తుంది. ఈ వెనిగర్ ద్రావణాన్ని కాఫీ మేకర్‌లోని వాటర్ రిజర్వాయర్‌లో పోసి బ్రూయింగ్ ప్రక్రియను ప్రారంభించాలి. యంత్రం సగం వరకు పనిచేసిన తర్వాత దాన్ని ఆపి సుమారు 30 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఈ విరామం వల్ల లోపల గట్టిగా పేరుకుపోయిన మలినాలను ద్రావణం



సులభంగా కరిగిస్తుంది. తర్వాత మళ్లీ యంత్రాన్ని ఆన్ చేసి మిగతా బ్రూయింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ సమయంలో కారాఫ్‌లో వచ్చే నీరు రంగు మారినట్లుగా కనిపించవచ్చు లేదా మలినాలు కనిపించవచ్చు. ఇది ద్రావణం తన పని చేస్తున్నదని సూచిస్తుంది. ప్రక్రియ పూర్తయ్యాక ఆ నీటిని పారబోసి, కారాఫ్‌ను మళ్లీ స్వల్పంగా కడగాలి.
కాఫీ ఎల్లప్పుడూ రుచిగా ఉండాలంటే..తర్వాత యంత్రంలో తాజా నీటిని నింపి ఒక పూర్తి బ్రూయింగ్ సైకిల్‌ను నడపాలి. వెనిగర్ వాసన లేదా రుచి పూర్తిగా తొలగేందుకు ఈ ప్రక్రియను మరోసారి పునరావృతం చేయాలి. రెండు సార్లు కడిగిన తర్వాత కాఫీ మేకర్ పూర్తిగా శుభ్రంగా, వాసనలేమిగా మారుతుంది. ఇక కారాఫ్, ఫిల్టర్ బాస్కెట్, అలాగే తీసేయగలిగే ఇతర భాగాలను వెచ్చని సబ్బునీటితో బాగా కడగాలి. ఈ భాగాల్లో ఎక్కువగా కాఫీ ఆయిల్స్, మురికి పేరుకుపోతాయి కాబట్టి మెల్లగా రుద్దుతూ శుభ్రం చేయాలి. తరువాత వాటిని పూర్తిగా ఆరబెట్టి మళ్లీ అమర్చాలి. చివరిగా కాఫీ మేకర్ వెలుపలి భాగాన్ని మృదువైన తడి వస్త్రంతో తుడవాలి. దీని వల్ల వేలిముద్రలు, దుమ్ము, మరకలు తొలగిపోతాయి. బయట భాగం శుభ్రంగా ఉంటే యంత్రం మొత్తం కొత్తలా కనిపిస్తుంది. కాఫీ మేకర్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ ఉంటే ప్రతిరోజూ తాగే కాఫీ
మరింత మృదువుగా, తాజాగా రుచిగా ఉంటుంది.

# అమరావతి మన ఏకైక రాజధాని -- ముగ్గులతో ఆత్మగౌరవం చాటిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**శ్రీకాకుళం జిల్లా ఏప్రిల్ 05**

పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో అమరావతిని మన ఏకైక రాజధానిగా బిల్లు అమలు చేసిన సందర్భంగా కార్యాలయంలో ముగ్గులు వేసి హర్షం తెలిపిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి గడప ముందు పండుగ వాతావరణం ఉట్టిపడేలా రంగురంగుల ముగ్గులు వేయాలని, అవి కేవలం అలంకరణకే పరిమితం కాకుండా తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఉండాలని తెలిపారు. అమరావతి రాజధాని పట్ల మన నిబద్ధత, ఐక్యత స్పష్టంగా కనిపించేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.అలాగే ఈ ముగ్గులు అమరావతి స్ఫూర్తిని, అభివృద్ధి పట్ల మన ఆకాంక్షను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంపై మనకున్న కృతజ్ఞతా




భావాన్ని తెలియజేసేలా ఉండాలని పేర్కొన్నారు.ప్రతి కుటుంబం



ఈ కార్యక్రమాన్ని పండుగలా భావించి, గడప ముందు ముగ్గులతో ఆనందోత్సాహాలను పంచుకుంటూ అమరావతికి మద్దతుగా తమ స్వరం వినిపించారు.ఈ మండల ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాతపట్నం మండల 34 గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఆత్మీయ వీడ్కోలు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**శ్రీకాకుళం జిల్లా ఏప్రిల్ 04**

గ్రామాలాభివృద్ధికి సర్పంచుల సేవలు అమూల్యం -- సభలో ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రశంసలు.



పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గల కె ఎస్ ఎం ప్లాజాలో మండల సర్పంచులకు ఘన సత్కారం చేసి మెమొంటోలు అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు.పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అధ్యక్షతన స్థానిక కె ఎస్ ఎం ప్లాజాలో 34 గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీ కాల ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు.అనంతరం సర్పంచుల పరిపాలన విధానం,గ్రామాభివృద్ధిలో వారు చేసిన సేవల గురించి మాట్లాడి, వారి కృషిని ప్రశంసించారు.గ్రామ స్థాయి అభివృద్ధికి సర్పంచులు కీలక పాత్ర పోషించారని, వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచులను సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల ఎన్డీఏ కూటమి నాయకులు, సర్పంచులు,సర్పంచు ప్రతినిధులు, వార్డు మెంబర్స్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**శ్రీకాకుళం జిల్లా ఏప్రిల్ 05**

మహానేత, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో కోర్టు కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో ఆయన చూపిన దారి నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.అలాగే, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహానేతల జయంతులను జరుపుకోవడం ద్వారా వారి ఆశయాలను యువతకు చేరవేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆయన స్ఫూర్తితో సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని మహానేతకు నివాళులు అర్పించారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణం:-తహాశీల్దార్ జి.సుభద్రమ్మ

**- ఆల్ ఇండియా చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో 4,5,6,7,8,9వ ర్యాంకులు సాధించిన శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు,ఎం ఐ ఛాంపియన్ ఇండియా సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా మ్యాథ్స్, చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో .జాతీయస్థాయిలో 5వ ర్యాంక్ సాధించిన 10వ తరగతి విద్యార్థి ఎస్.అయాజ్ అలీ.. అభినందించిన తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఎంఈఓ-2 సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివ లక్ష్మి రెడ్డి**







**పాములపాడు(ఏప్రిల్-5):-:-**

నంద్యాల జిల్లా, మండల కేంద్రమైన పాములపాడులోని, శ్రీ వివేకానంద విద్యా విహార్ హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబర్చారు. ఆల్ ఇండియా మ్యాథమెటిక్స్ చాలెంజ్ ఎగ్జామ్స్ లో జాతీయస్థాయిలో 5వ ర్యాంకు సాధించిన సయ్యద్.అయాజ్ అలిని తహసిల్దార్- జి.సుభద్రమ్మ, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్- సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివ లక్ష్మారెడ్డి లు అభినందించారు. ఎం ఐ ఛాంపియన్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ చాలెంజింగ్ ఎగ్జామ్స్‌లో పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా 4వ ర్యాంక్ నుండి 9వ ర్యాంక్ వరకు సాధించి పతకాలు గెలుచుకున్నారు. ఈ పరీక్షల్లో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని మొత్తం 24 గోల్డ్ మెడల్స్, 13 సిల్వర్ మెడల్స్, 6 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. మొత్తం 70 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 32 మంది విద్యార్థులు 44 జాతీయ స్థాయి పతకాలు సాధించడం విశేషం.ఈ సందర్భంగా పాఠశాలలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ జి.సుభద్రమ్మ,, మండల విద్యా అధికారిణి-2 సుభాషిణి దేవి, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇటువంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ప్రతిభను వెలికి తీస్తాయని అన్నారు.కార్పొరేట్ పాఠశాలలతో పోటీగా గ్రామీణ పాఠశాల అయిన శ్రీ వివేకానంద విద్యా విహార్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పతక విజేతలకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ అందజేశారు. 10వ తరగతి విద్యార్థిని ఉమాశ్రీ మాథ్స్, సైన్స్, ఇంగ్లీష్‌లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించగా, అనీషా రెండు గోల్డ్ మెడల్స్ గెలుచుకుంది. సయ్యద్.అయాజ్ అలీ మాథ్స్‌లో గోల్డ్ మెడల్, శృతి సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అలాగే విష్ణువర్ధన్, ప్రశాంత్, దీక్షిత, వర్షిణి, ఇషాంత్ చంద్ర తదితర విద్యార్థులు ప్రతిభ కనబర్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.ఎస్.ఆర్. గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ దేవిక, శ్రీశైలం జిల్లా పరిషత్ హైస్కూల్ హెడ్మాస్టర్ సన్వర్ ఖాన్, టిడిపి జూపాడుబంగ్లా కన్వీనర్ పుల్లన్న యాదవ్, కల్చరల్ ఇన్‌చార్జ్ షాజహాన్, అకాడమిక్ ఇన్‌చార్జ్ బాలకృష్ణమ్మతో పాటు ఉపాధ్యాయులు సురేంద్ర, నారాయణ, హబీబుల్లా, రామస్వామి, రాణి, పుష్ప, శ్రీలక్ష్మి, చంద్రకళ, గాయత్రి, జయలక్ష్మి, నసీమా తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రుణాలకు చార్జీలు రద్దు , బ్యాంక్ మేనేజర్ నిర్మలా కుమారి,

**ఉలవపాడు ఏప్రిల్ 4**

ఉలవపాడు మండలం ఉలవపాడు ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ శాఖ నందు బ్యాంకు మేనేజర్ బి నిర్మల కుమారి అధ్యక్షతన బ్యాంకు ఖాతాదారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ తేదీ 1-4-2026 నుండి మా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రైతు వ్యవసాయ రుణాలను పై మూడు లక్షల వరకు ఎలాంటి ప్రాసెసింగ్ చార్జీలు గాని డాక్యుమెంట్ చార్జెస్ గానీ లేకుండా రద్దు చేశారు. అని తెలిపారు అర్హులైన రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా 3 లక్షల వరకు రుణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. అవకాశాన్ని ఉలవపాడు మండల పరిధిలో ఉన్న గ్రామాల రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ అవసరాలను తీర్చుకోవాలని తెలిపారు. రైతులకు ఖాతాదారులకు బంగారంపై రుణాలు గ్రాముకి 9500 ఇస్తామని బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు. ఈ సమావేశంలో బ్యాంక్ సిబ్బంది ఎం.జ్యోతి, సత్యలక్ష్మి, సురేష్, శివారెడ్డి, ఎస్. మల్లికార్జున రెడ్డి, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.



# దేశానికే తలమానికంగా అమరావతి నిర్మాణం

**రాజధానికి పార్లమెంట్ ఆమోదం - ప్రజా విజయం**

**హర్షం తెలుపుతూ కొవ్వొత్తులు వెలిగించిన ఎమ్మెల్యే ఇంటూరి**

**కందుకూరు ఏప్రిల్ 4**

ప్రజారాజధాని అమరావతికి పార్లమెంటు ఉభయసభల్లో ఆమోదం తెలిపి, చట్టబద్ధత కల్పించడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు... శనివారం రాత్రి పలువురు నేతలతో కలిసి ఆయన కొవ్వొత్తులు వెలిగించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరావతిని అడ్డుకోవడానికి జగన్ అండ్ కో ఎన్నెన్ని కుట్రలు చేశారో ప్రజలు మరిచిపోలేదన్నారు. రైతులను కొట్టించడం, ముఖ్యంగా మహిళలను హింసించిన విధానం చూసి రాష్ట్ర ప్రజలంతా కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తు చేశారు. మూడు రాజధానుల పేరుతో 33 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల జీవితాలతో ఆటలాడారన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ... న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర



చేసినప్పుడు ప్రజలంతా వెంట నడిచిన విషయాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గం కదిలివచ్చి రైతులకు సంఘీభావం తెలిపిందన్నారు. వారి పోరాటం ఫలించి, అమరావతికి చట్టబద్ధత కలిగిందని, చివరకు న్యాయమే గెలిచిందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదలతో, కేంద్ర ప్రభుత్వం సహకారంతో అమరావతి నిర్మాణం శరవేగంగా జరుగుతోందని ఎమ్మెల్యే తెలిపారు. రాబోయే రోజుల్లో దేశానికే ఆదర్శంగా మారేలా రాజధానిని చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దుతున్నారని ప్రశంసించారు. జగన్ సహా ఎవరు కూడా , అమరావతిని ఎప్పటికీ ఏమీ చేయలేరని నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు కందుకూరు మండలం టీడీపీ మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, పార్టీ నాయకులు బత్తిన మాల్యాద్రి, గొర్రెపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం కమనీయం శ్రీ కోదండ రాముని కళ్యాణం

**కందుకూరు పట్టణం**

కందుకూరు పట్టణంలోనే పెద్ద బజారు నందు ఉన్న శ్రీ కోదండ రామాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం జరిగింది.టీటీడీ వేదపండితులు శ్రీమాన్ గుడివర్తి అనంత వెంకట దీక్షితులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు అనిల్ స్వామి, పవన్ స్వామి ఉదయం మురారిశెట్టి స్వామి ఇంటి వద్ద శ్రీ సీతారాముల ఎదుర్కోల కార్యక్రమం సాంప్రదాయ బద్దంగా ఎంతో



వైభవంగా నిర్వహించారు. సేవా కాలం, పారాయణ, చతుహు స్థానా అర్చన, లక్ష్మి నరసింహ హవనము, రఘు పూర్ణాహుతి శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గుంటూరు అగ్రహారానికి చెందిన గోగంటి అప్పలాచార్యులు వారి వ్యాఖ్యానం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేలాది మంది భక్తులు స్వామివారి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం రథోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ రథోత్సవానికి మురారి శెట్టి వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారి శెట్టి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, కోశాధికారి అప్పల మధు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది.

# సైబర్ సెక్యూరిటీ డ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యలో తిరుగులేని ప్రకాశం... జేఎన్‌టీయూ నుంచి రెండు గోల్డ్ మెడల్స్

**కందుకూరు పట్టణం**

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్) విద్యార్థులు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ నిర్వహించిన 12వ కాన్వొకేషన్‌లో విశిష్ట ప్రతిభ కనబరిచి రెండు బంగారు పతకాలు సాధించారు. ఈ విషయాన్ని కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జేఎన్‌టీయూ కాకినాడ క్యాంపస్‌లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కాన్వొకేషన్‌లో కళాశాలకు చెందిన షేక్ కరిష్మా -- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు కొర్రపాటి అపర్ణ -- సైబర్ సెక్యూరిటీ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా, యూనివర్సిటీ ఉన్నతాధికారుల సమక్షంలో ఈ గౌరవాన్ని అందుకోవడం కళాశాలకు విశేష గౌరవంగా నిలిచింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, "విద్యార్థుల అచంచల కృషి, పట్టుదలతో పాటు కళాశాలలో అమలు చేస్తున్న నాణ్యమైన బోధన విధానాలు, పరిశోధన ప్రోత్సాహం, నిరంతర నాణ్యతాభివృద్ధి




చర్యల సమ్మిళిత ఫలితమే ఈ విజయాలు" అని పేర్కొన్నారు. అలాగే ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్ డా. షేక్ సురియా షిహాబ్ తమ పరిశోధన వ్యాసాన్ని ప్రఖ్యాత టాంజ్ స్కోపస్ జర్నల్‌లో ప్రచురించడం కళాశాలలో పెరుగుతున్న అకడమిక్ ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచిందని తెలిపారు. "ఫ్యాకల్టీ అప్‌గ్రేడేషన్, నూతన బోధన విధానాలు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఈ నాణ్యతా దృక్పథం, విద్యార్థుల కఠిన శ్రమ కలిసి ఈ బంగారు పతకాల విజయానికి దోహదపడ్డాయి" అని ఆయన స్పష్టం చేశారు.అంతేకాక, డా. విజయ శ్రీనివాస్ ఈ సందర్భంగా బంగారు పతకాలు సాధించిన విద్యార్థులను, అలాగే వారి విజయానికి తోడ్పడిన అధ్యాపకులను అభినందిస్తూ, "ఇది మా విద్యార్థుల ప్రతిభకు మాత్రమే కాకుండా మా ఫ్యాకల్టీ నిబద్ధతకు కూడా ప్రతీక" అని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, "విద్యార్థులు సాధించిన ఈ అద్భుత విజయాలు మా సంస్థకు గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించేందుకు విద్యార్థులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తాము" అని తెలిపారు.విద్యార్థుల ఈ విశిష్ట విజయంపై కళాశాల మేనేజ్‌మెంట్, వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## రేణిగుంట- రౌడీ షీటర్లకు అర్బన్ సిఐ హెచ్చరిక




**రేణిగుంట ఏప్రిల్ 5:**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని రేణిగుంట అర్బన్ సిఐ జయచంద్ర స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పరిధిలోని రౌడీ షీటర్లకు మరియు అనుమానితులకు , ఆయన ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని, పాత నేరస్తులు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు.ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా వారిపై కఠినమైన పి.డి యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు.నేర ప్రవృత్తిని వీడి, కుటుంబ సభ్యులతో కలిసి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన హితవు పలికారు.ముఖ్యంగా ఎన్నికల సమయం లేదా ఇతర కీలక సందర్భాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు మరియు కౌన్సెలింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు సంబంధిత వ్యక్తులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన:- మోహన్ మురళి



**తిరుపతి వెదురుకుప్పం:-**మాజీ ఉప ప్రధాని .బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వెదురుకుప్పం మండల కేంద్రంలో ఆ మహనీయుని చిత్రపటానికి ఘన నివాళులర్పించిన వెదురుకుప్పం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మోహన్ మురళి అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన జీవితాంతం కృషి చేశారు సామాజిక న్యాయ పోరాట యోధుడిగా విశిష్ట పార్లమెంటరీగా ప్రజాస్వామ్యవాదిగా పేరుగాంచిన వ్యక్తిని మోహన్ మురళి కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు దళిత నాయకులు ధర్మయ్య,లోకనాథయ్య,మునేయ్య, పొన్నయ్య,ప్రసాద్, వాసు,మహేంద్ర, వెంకటముని,డాక్టర్ సుబ్రహ్మణ్యం, సతీష్,రాజేష్,తిరుమలయ్య,గాంధీ, కేసువులు,కల,శివాజీ రమేష్ బాబు నరసింహారెడ్డి హరినాథ్ రెడ్డి పెద్దపురెడ్డి తదితరులు పాల్గొని నినాదాలతో జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఘనంగా డా. బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**తిరుపతి** తిరుపతి రూరల్ తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, విశిష్ట రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి రూరల్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి ప్రధాన అతిథిగా హాజరై డా. బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాబు జగజ్జీవన్ రామ్ దేశ అభివృద్ధికి, సామాజిక న్యాయం, సమానత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమాన అవకాశాలు కల్పించడంలో ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అవిలాల పంచాయితీ మాజీ సర్పంచ్ చెందిలి వెంకటరమణ, అధికారులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొని డా. బాబు జగజ్జీవన్ రామ్ సేవలను స్మరించుకున్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119 జయంతి




**రేణిగుంట ఏప్రిల్ 5:**సందర్భంగా తిరుపతి అర్బన్ తహసిల్దార్ ఆఫీస్ నందు వీఆర్వోఅసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షులు ఢ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి చంగల్ రాయలు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరిగినాయి తహసీల్దార్ సురేష్ బాబు మరియు డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపినారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ. మండల సర్వేయర్. ఆర్ ఎస్ డి టి వీఆర్వోలు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి.ఈనెల 10 వ తేది నుండి 12వ తేది వరకు పాదయాత్రను జయప్రదం చేయండి. సిపిఐ



**అనంతపురం ప్రతినిధి 05**ఆత్మకూరు మండలం గొరిదిండ్ల తాండ నందు సిపిఐ రాప్తాడునియోజకవర్గ గొరి దిండ్ల తండాలో శాఖ సమావేశం వేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ రాప్తాడు నియోజకవర్గం సహాయ కార్యదర్శి నీళ్ల పాలు రామకృష్ణ, సిపిఐ ఆత్మకూరు మండల కార్యదర్శి బండారు శివమాట్లాడుతూ. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఏప్రిల్ 10 వ తేది నుండి 12 వ తేదీ వరకు అనంతపురం నుండి వయా బత్తలపల్లి బండ్లపల్లి వరకు సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ , రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య,తో రాష్ట్ర నాయకులు ప్రజా సంఘాలు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాగరాజు నాయక్, గోపాల్ నాయక్, కృష్ణమూర్తి, తులసినాయక్, లక్ష్మీదేవి, లక్ష్మి, లలితమ్మ, నాగరాజు నాయక్, నాగేంద్ర, హరిచంద్ర, బాల నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ 119 వ జయంతి



**తిరుపతి :**కలికిరి భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కలికిరి పట్టణంలో అంబేద్కర్ కూడలి నందు భారతీయ అంబేద్కర్ సేన నియోజవర్గ కన్వీనర్ వంగిమళ్ళ గురునాథ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీల రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దళిత ,గిరిజనకు స్వేచ్ఛ ,రైతులకు ఆసరా , కార్మికులకు రక్షణ, భారత రాజ్యాంగ రచనలో తోడ్పాటు ఇవన్నీ సాధించిన నేత బాబు జగ్జీవన్ రామ్ అని ,నిరుపేద కుటుంబంలో జన్మించి దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోసించే స్థాయికి చేరుకున్న బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని వీరు కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ ఆర్థిక, సామాజిక ఇబ్బందులను అధికమించి భారతదేశ ఉప ప్రధాని ఉన్నత స్థానాలకు చేరి, దేశ స్వతంత్ర పోరాటంలో పాల్గొనడం దగ్గర నుంచి స్వతంత్ర భారతవాణి నిర్మాణంలో మూడు దశాబ్దాల పాటు ఆయన సేవలు అందించారని, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో కార్మికుల హక్కుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని అలాగే వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో హరిత విప్లవాన్ని తీసుకువచ్చి హరిత మండలాలను అభివృద్ధి చేసి మొదటిసారి భారతదేశ ఆహార స్వయం ప్రతిపత్తి సాధించే దిశగా చేసి దేశాన్ని కరువు బారి నుండి కాపాడారని అదేవిధంగా 1971 వ సంవత్సరంలో భారత్ -పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా ఉండి దేశానికి విజయం అందించడంలో ఆయన చేసిన కృషి గర్వించదగ్గ విషయమని వీరు అన్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ పేద ప్రజల హక్కులను రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని చట్టం రూపంలో అమలు కావడానికి బాబు జగ్జీవన్ రావ్ చేసిన కృషి వెలకట్టలేని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలోభారతీయ అంబేద్కర్ సేన నాయకులు వంగిమళ్ళ గురునాథ, కటారి గంగాధర, వర్ల చంద్రయ్య , చిన్నగాళ్ల హరిబాబు, లేవాకు ఎల్లయ్య ,నగిరిమడుగు చంద్రాయుడు, బంగి ఈశ్వరయ్య, ఎన్. సుబ్బరాయుడు, తూర్పుంటి వీరాంజనేయులు నరసింహులు, రెడ్డి చందు కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీలతో మోసాలు ఆపకపోతే సంపూర్ణ సమ్మెకు దిగుతాం -- సిఐటియు

### రేపటి నుంచి స్విమ్స్ కార్మికుల పోరాటం ఉధృతం



**తిరుపతి** స్విమ్స్ కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న పోరాటం రోజురోజుకూ ఉధృతంగా మారుతోంది. పదేపదే హామీలు ఇస్తూ వాటిని అమలు చేయకుండా కార్మికులను మోసం చేయడం యాజమాన్యానికి అలవాటుగా మారింది. ఇకపై ఈ మోసాలను భరించే పరిస్థితి లేదని, వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే సంపూర్ణ సమ్మెకు దిగుతామని సిఐటియు స్పష్టం చేసింది.ఈ సందర్భంగా సిఐటియు నగర ఉపాధ్యక్షులు కే వేణుగోపాల్ మాట్లాడుతూ---హామీల పేరుతో కార్మికులను మోసం చేయడం తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎండనక వాననక 38 రోజులుగా నిరసన తెలుపుతున్నా యాజమాన్యం స్పందించకపోవడం అత్యంత దురదృష్టకరం అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం అనేది కార్మికులపై అన్యాయం మాత్రమే కాకుండా వారి గౌరవాన్ని దెబ్బతీసే చర్య అని విమర్శించారు.గతంలో పలుమార్లు హామీలు ఇచ్చి మాట తప్పిన యాజమాన్యం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలి. గత సంవత్సరం ఇచ్చిన హామీలు ఇంకా అమలు కాలేదు, 10 నెలలు గడిచినా సమస్యలు పరిష్కారం కాలేదు. మార్చి 31, ఏప్రిల్ 2 తేదీల్లో పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చక పోవడం యాజమాన్య నిర్లక్ష్యానికి నిదర్శనం. ఈ విధానం కొనసాగితే పరిస్థితులు అదుపులో ఉండవని హెచ్చరించారు. కార్మికుల ప్రధాన డిమాండ్లు అయిన శానిటేషన్ రద్దు చేసి వార్డుబాయ్స్‌గా గుర్తించడం, జీతాలు పెంపు వంటి అంశాలను వెంటనే అమలు చేయాలి. ఇవి కార్మికుల హక్కులు---వీటిని నిర్లక్ష్యం చేయడం అమౌంట్ సరైనది కాదని. సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తే పోరాటం మరింత తీవ్రమవుతుంది తెలిపారు.రేపటి నుంచి పోరాటం ఉధృతంగా తీసుకెళతున్నామని సిఐటియు ప్రకటించింది. ఇది కేవలం ఆరంభమేనని, సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సంపూర్ణ సమ్మెకు పిలుపునిచ్చి స్విమ్స్ కార్యకలాపాలను పూర్తిగా స్థంభింప జేసే స్థాయికి ఉద్యమాన్ని తీసుకెళ్తామని హెచ్చరించింది.కార్మికుల సహనాన్ని పరీక్షించవద్దని, ఇప్పటికైనా యాజమాన్యం చైతన్యం ప్రదర్శించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో జరిగే పరిణామాలకు యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఐటియు స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో స్విమ్స్ యూనియన్ కార్యదర్శి జి రవి, అధ్యక్షులు వి సూరి, కోశాధికారి మారి ముత్తు, నాయకులు గోపి, మునికృష్ణ, పి వెంకటేష్, మునేంద్ర, జయమ్మ, జనార్ధన్, రాజా, కోటయ్య, జై చంద్ర, తులసీరామ్ తదితరులు పాల్గొన్నారు

## మంగినాయనపల్లిలో జనసేన పార్టీ జండా ఆవిష్కరణ,పార్టీ కార్యాలయం ప్రారంభం..... జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్

### పల్లె పల్లెకి జనసేన జనసేన పార్టీ విస్తరించి,పార్టీ కార్యాలయాలు ప్రారంభించాలి... జనసేన పార్టీ పాకాల మండల అధ్యక్షుడు తలారి గురునాథ్





**చంద్రగిరి,ఏప్రిల్05** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజక వర్గం పాకాల మండలం దామలచెరువు పంచాయితీ మంగి నాయనపల్లిలో జనసేన పార్టీ కార్యాలయం జనసేన నాయకులు మరసాని రమేష్ బాబు,పాకాల మండల అధ్యక్షులు తలారీ గురునాథ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్,బిజెపి నాయకులు మేడసాని పురుషోత్తమ నాయుడు,ఆరు మండలాల జనసేన పార్టీ అధ్యక్షులు,జన సైనికులు కలిసి ఆదివారం ప్రారంభించారు. ముందుగా జెండా ఆవిష్కరణ చేశారు.దామలచెరువు నుండి మంగినాయనపల్లె వరకు మోటర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి దేవర మనోహర్, పాకాల మండల అధ్యక్షుడు తలారి గురునాథ్ మాట్లాడుతూ పల్లె పల్లెకి జనసేన పార్టీ కార్యాలయాలు అనే మహత్తర లక్ష్యంతో జనసేన పార్టీ కార్యాలయం మంగినాయనపల్లిలో ప్రారంభించడం జరిగిందని చెప్పారు.వచ్చే పంచాయతీ ఎలక్షన్లలో అన్ని సెగ్మెంట్లలో జనసేన పార్టీ తరపున అభ్యర్థులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు.మీకు ఏ సహాయం కావాలన్నా ముందుండి చేస్తామని,అండగా ఉంటామని చెప్పారు.జనసేన పార్టీ అధ్యక్షుడు,ఉప ముఖ్యమంత్రిగా ఉంటేనే గ్రామాల్లో ఎంతో అభివృద్ధి చేస్తున్నారని,అదే కొణిదల పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చేస్తే ఇంకా ఎంతో అభివృద్ధి పనులు చేస్తారని,రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు.జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి తన సొంత డబ్బులు వెచ్చించి,ముఖ్య కారకులైన జనసేన నాయకులు మరసాని రమేష్ బాబుని శ్యాలువ కప్పి సన్మానించారు.కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తపసి మురళి రెడ్డి,పార్టీ నాయకులు,జనసేన వీర మహిళలు,జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ-కురుమ ఆత్మీయ సమ్మేళన రాష్ట్ర కురుబ-కురుమ కార్పొరేషన్





**కర్నూలు** కర్నూలు నగరంలో జూబ్లీ ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమ్మేళానికి ముఖ్య అతిథులుగా కురుబ కుల బాంధవులు రాజకీయ నాయకులు బిసీ సంక్షేమ శాఖ మంత్రులు ఎస్ సవితమ్మ అక్క మరియు కర్నూల్ పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్న హాజరవడం జరిగింది చైర్మన్ గారు మాట్లాడుతూ ఈ సమ్మేళనం ఆంధ్రప్రదేశ్ కురుబ కురుమ బంధువులకు ఎంతో ప్రతిష్టాత్మకం, లినా ఒక్క మాటకు ఈ రోజు రాష్ట్రంలో గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి నుంచి అందరు వచ్చినందుకు కురుబ-కురుమ కుల బంధువులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను రాష్ట్రంలో కురుబ కురుమ రాయలసీమలో మాత్రమే కాదు కోస్తా ఆంధ్రలో కూడా ఉన్నారని నిరూపించుకున్నరు నా కుల బంధువులకు నా యొక్క నమస్కారము మేము ఆర్థికంగా విద్యాపరంగా వ్యాపారాలపరంగా అన్నిరంగంలో ఉన్నాము కానీ రాజకీయంలో మాత్రం మన రాష్ట్రంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాత్రం గుర్తించారు కానీ కర్నూల్ లో కూడా మన కులస్తులు రాజకీయంగా కూడా ఎదిగే శక్తి ఉందని చూపించాము మాకు ఇచ్చిన కర్నూల్ పార్లమెంటు గెలిపి చూపించాం అంతేకాదు వేరే జిల్లాలో కూడా మన కులస్తులు బలిష్టంగా ఉన్నారని ఈరోజు కళ్ళారా మిమ్మల్ని చూస్తున్నాను రాష్ట్రంలో కొద్ది రోజులకు స్థానిక ఎలక్షన్లో వస్తున్నాయి అందులో కూడా మనము మన కులస్తులను నిలబెట్టి గెలుచుకుందాం అంతేకాదు వచ్చే సార్వత్రిక ఎన్నికల లోపు ఇంకా కొన్ని నియోజకవర్గాలు పెరుగుతున్నాయి అందులో కూడా మనము పోటీ చేయాలంటే మనము మన కులస్తులందరూ ఏకతాటిగా నిలబడాలి, అప్పుడు మాత్రం రాజకీయ పార్టీలు మన కులస్తులను గుర్తించి టికెట్ ఇస్తాయి అందుకోసమే రాష్ట్రస్థాయి కమిటీని కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ కమిటీలో కులం కోసం కుల అభివృద్ధి కోసం నిస్వార్ధంగా పనిచేసే నాయకులు ముఖ్యంగా యువకులు ముందుకు రావాలని పిలుపునిచ్చినారు అందుకు మన కులస్తులందరూ ఏకతాటిగా నా మాటను గౌరవించి వచ్చినారు, మినిస్టర్ సవితమ్మ అక్క మరియు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్న నేతృత్వంలో రాష్ట్ర కమిటీ చేసుకోవడం మంచిది అని నిర్ధారించి ఈరోజు రాష్ట్ర కమిటీ లో నిస్వార్ధంగా కులం కోసం పని చేసే నాయకులు పేర్లు ఇవ్వండి అంటే చాలామంది పేర్లు వచ్చినాయి కానీ అందులో మన కుల పెద్దలందరూ కూర్చొని కమిటీని ఏర్పాటు చేసుకొని రాష్ట్ర కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి



ఈశ్వరయ్య, జగదీష్, రెడ్డి ప్రసాదు, జయప్ప, అర్జున్ రావు, రెడ్డప్ప, రాగే పరశురాం, బిజెపి రాజేష్, ఎస్ కె మల్లికార్జున, సర్పంచ్ కురువ సుధాకర్, కార్పొరేషన్ డైరెక్టర్లు మరియు మన కుల పెద్దలు యువకులు రైతులు పాల్గొన్నారు

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక
సోమవారం,
ఏప్రిల్ 06, 2026



# రూ.7.20 కోట్లు పెట్టినందుకు వడ్డీతో సహా చెల్లించేస్తున్నాడు..



ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ అదృష్టం మామూలుగా లేదు. ముఖ్యంగా ఆ జట్టు నమ్ముకున్న యువ లెగ్ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన మాయాజాలంతో గుజరాత్ టైటాన్స్ నోటికాడ ముద్దను లాగేసుకున్నాడు. గత రెండు సీజన్లలో ఫామ్ లేక ఇబ్బంది పడ్డ ఈ స్పిన్ మాంత్రికుడు, ఇప్పుడు రాజస్థాన్ జెర్సీలో సింహంలా గర్జించాడు. గుజరాత్ చేతుల్లో ఉందనుకున్న మ్యాచ్‌ను తన 4 వికెట్ల స్పెల్‌తో ఒక్కసారిగా మలుపు తిప్పాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఈ పోరులో గుజరాత్ టైటాన్స్ 211 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చాలా ధీమాగా కనిపించింది. ముఖ్యంగా సాయి సుదర్శన్ 73 పరుగులతో క్రీజులో పాతుకుపోయి మ్యాచ్‌ను గుజరాత్ వైపు తిప్పేస్తున్నాడు. ఆ సమయంలో బంతిని అందుకున్న రవి బిష్ణోయ్, తన గూగ్లీలతో మాయ చేశాడు. వరుసగా రెండు వికెట్లు తీసి గుజరాత్ ఇన్నింగ్స్‌ను దెబ్బతీశాడు. మొత్తం 4 ఓవర్లలో 41 పరుగులిచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టాడు. ముఖ్యంగా సెట్ బ్యాటర్ సాయి సుదర్శన్ వికెట్ తీయడమే ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్ అని చెప్పాలి.మ్యాచ్ అనంతరం బిష్ణోయ్ తన మనసులోని మాటను పంచుకున్నాడు. "గత సీజన్ నాకు చాలా కష్టంగా గడిచింది. నా లెంగ్త్ విషయంలో చిన్న పొరపాటు జరిగినా బ్యాటర్లు ఫోర్లు, సిక్సర్లు బాదేవారు. అందుకే ఈసారి ఆఫ్-సీజన్‌లో నా బౌలింగ్ లెంగ్త్ మీద, శారీరక దృఢత్వం మీద చాలా వర్కౌట్ చేశాను. డొమెస్టిక్ క్రికెట్ ఆడి నా తప్పులను సరిదిద్దుకున్నాను. ఈరోజు నేను వైవిధ్యంగా బౌలింగ్ చేయడం వల్లే బ్యాటర్లు తడబడ్డారు" అని వివరించాడు. బిష్ణోయ్ ప్రదర్శన వల్ల రాజస్థాన్ రాయల్స్ వరుసగా రెండో విజయం నమోదు చేసి పాయింట్ల పట్టికలో టాప్ ప్లేస్‌కు చేరుకుంది.

# తగలరాని చోట బంతి తగిలే.. కన్నీళ్లు పెట్టిన మహ్మద్ సిరాజ్




రాజస్థాన్ రాయల్స్ జట్టు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ఐదో ఓవర్‌లో అశోక్ శర్మ వేసిన మొదటి బంతిని యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ బలంగా బాదాడు. ఆ బంతి బ్యాట్ అంచుకు తగిలి బౌండరీ వైపు వేగంగా దూసుకెళ్లింది. వెనక వైపు ఫీల్డింగ్ చేస్తున్న మహ్మద్ సిరాజ్ ఆ బంతిని అడ్డుకోవడానికి తన ప్రాణాలను పణంగా పెట్టి గాలిలో దూకాడు. బంతిని ఆపే క్రమంలో అతను మైదానంలోనే పల్టీలు కొడుతూ బౌండరీ అవతల పడిపోయాడు. నొప్పితో విలవిలలాడిన సిరాజ్..బంతిని ఆపినప్పటికీ, సిరాజ్ కిందపడిన విధానం చూస్తే ఏదో పెద్ద ప్రమాదమే జరిగినట్లు అనిపించింది. బంతి మీద పడి దొర్లడంతో అతని శరీరానికి తీవ్రమైన గాయం తగిలింది. భరించలేని నొప్పితో సిరాజ్ అక్కడే కుప్పకూలిపోయి ఏడవడం ప్రారంభించాడు. వెంటనే జట్టు వైద్యులు మైదానంలోకి వచ్చి అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. సిరాజ్ ముఖంలో కనిపిస్తున్న బాధను చూసి క్రీడాకారులు, స్టేడియంలోని ప్రేక్షకులు ఆందోళనకు లోనయ్యారు. జట్టులో అత్యంత కీలకమైన బౌలర్ ఇలా గాయపడటం గుజరాత్ జట్టుకు పెద్ద దెబ్బగా భావించారు.సిరాజ్ మైదానాన్ని వీడటంతో అతను ఈ మ్యాచ్‌లో మళ్ళీ ఆడతాడా లేదా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి. కానీ, కాసేపటి తర్వాత గుజరాత్ అభిమానులకు శుభవార్త అందింది. ఆ గాయం అంత తీవ్రమైనది కాదని, కేవలం స్వల్ప నొప్పి మాత్రమేనని వైద్యులు తేల్చారు. తక్కువ సమయంలోనే కోలుకున్న సిరాజ్, తిరిగి మైదానంలోనే కోలుకున్న సిరాజ్, తిరిగి మైదానంలోకి అడుగుపెట్టి తన బౌలింగ్ కోటాను పూర్తి చేశాడు. అతను తిరిగి రావడంతో స్టేడియం ఒక్కసారిగా చప్పట్లతో మారుమోగిపోయింది. ఈ మ్యాచ్‌లో సిరాజ్ మొదట కొంచెం ఎక్కువ పరుగులు ఇచ్చినప్పటికీ, గాయం తర్వాత తిరిగి వచ్చి తన పోరాట పటిమను చాటుకున్నాడు. 32 ఏళ్ల ఈ వేగవంతమైన బౌలర్ టీమ్ ఇండియాకు మరియు ఐపీఎల్ జట్టుకు ఎంత ముఖ్యమో ఈ సంఘటన మరోసారి నిరూపించింది. అతని పట్టుదల, ఆట పట్ల ఉన్న నిబద్ధతను నెటిజన్లు సామాజిక మాధ్యమాల్లో ప్రశంసిస్తున్నారు. అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఐపీఎల్ మధ్యలోనే స్వదేశానికి వెళ్లిన స్టార్ ప్లేయర్



సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ షాక్..ఐపీఎల్ 2026 సీజన్ రసవత్తరంగా సాగుతున్న వేళ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్, ఆస్ట్రేలియా దిగ్గజం ప్యాట్ కమిన్స్ అర్ధాంతరంగా జట్టును వీడి స్వదేశానికి పయనమయ్యారు. వెన్నునొప్పి గాయం తీవ్రతరం కావడంతో ఫిట్‌నెస్ పరీక్షల నిమిత్తం ఆయన ఆస్ట్రేలియాకు వెళ్లడం ఇప్పుడు ఆరెంజ్ ఆర్మీ అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది.పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు.పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు.ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటిక ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు.కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు.

# మీరు లోన్ ఈఎంఐ చెల్లించకుంటే ఎంత పెనాల్టీ పడుతుంది?




బ్యాంకు పర్సనల్ లోన్, హోమ్ లోన్ తీసుకుంటే క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లించడం తప్పనిసరి ఒక వేళ చెల్లించని పక్షంలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అయితే మీరు ఒక నెల పాటు మీ గృహ రుణ జువీ×ని సకాలంలో చెల్లించలేకపోతే భయపడాల్సిన అవసరం లేదు. ఇది తరచుగా జీతం ఆలస్యం, ఊహించని ఖర్చులు లేదా వైద్య అత్యవసర పరిస్థితుల కారణంగా జరుగుతుంది. జువీ× గడువు తేదీ ముగిసిన వెంటనే బ్యాంక్ వ్యవస్థ మీ ఖాతాను గడువు ముగిసినట్లు చూపించడం ప్రారంభిస్తుంది. ప్రారంభంలో మీకు టెక్స్ట్ సందేశం లేదా ఇమెయిల్ ద్వారా రిమైండర్ అందుతుంది. ఆలస్యం మరికొన్ని రోజులు కొనసాగితే బ్యాంక్ కలెక్షన్ బృందం కాల్ చేసి కారణాన్ని విచారించవచ్చు.

ఈ ఆలస్యానికి బ్యాంక్ ఆలస్య చెల్లింపు ఛార్జీ లేదా జరిమానా వడ్డీని విధిస్తుంది. ఈ మొత్తం బ్యాంక్, రుణ ఒప్పందాన్ని బట్టి మారుతుంది. ఇది సాధారణంగా బాకీ ఉన్న జువీ×పై అదనపు వడ్డీగా జోడిస్తారు. ఆలస్యం ఎంత ఎక్కువగా ఉంటే ఛార్జ్ అంత ఎక్కువగా ఉంటుంది. ఆలస్యం జరిగితే వీలైనంత త్వరగా చెల్లించడం మంచిది.ఇది కూడా చదవండి: ఒక బ్యాంకులో ఎన్ని లక్షలు ఉంచాలో మీకు తెలుసా..? నియమాలు ఏంటిఒకే ఒక్క జువీ× ఆలస్యం వల్ల తమ క్రెడిట్ స్కోరు తగ్గుతుందని ప్రజలు తరచుగా భయపడతారు. అయితే బ్యాంకులు సాధారణంగా జువీ× 30 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే మాత్రమే క్రెడిట్ బ్యూరోలకు సమాచారాన్ని నివేదిస్తాయి. మీరు ఒక నెలలోపు బ్యాలెన్స్‌ను తిరిగి చెల్లిస్తే దాని ప్రభావం పెద్దగా ఉండదు. అయితే, జువీ×లు పదే పదే ఆలస్యం అయితే, మీ జ×దీ×ూ స్కోరు వేగంగా పడిపోవచ్చు. భవిష్యత్తులో కొత్త రుణం పొందడం కష్టమవుతుందిబ్యాంకు ఆ ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకోగలదా?ఈఎంఐ మిస్ అయిన వెంటనే ఇంటిని లీగల్ నోటీసు లేదా స్వాధీనం చేసుకోవు. బ్యాంకింగ్ నిబంధనల ప్రకారం.. వరుసగా 90 రోజులు చెల్లింపులు చేయకపోతేనే రుణాన్ని ఫ్రాుగా పరిగణించాలి. అప్పుడే తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభమవుతాయి. దీని అర్థం ఒక నెల పాటు చెల్లించకపోవడం వల్ల మీ ఇల్లు కోల్పోయే ప్రమాదం ఉండదు. కానీ నిరంతర నిర్లక్ష్యం ఖరీదైనది కావచ్చు.అటువంటి పరిస్థితిలో ఏమి చేయాలి?మీరు జువీ× మిస్ అయి ఉంటే మీ బ్యాంకును సంప్రదించి కారణాన్ని వివరించండి. జరిమానాతో సహా మొత్తాన్ని వీలైనంత త్వరగా తిరిగి చెల్లించడానికి ప్రయత్నించండి. సమస్య కొనసాగితే మీరు బ్యాంకుతో రీషెడ్యూల్ లేదా మారటోరియం వంటి ఆప్షన్ల గురించి బ్యాంకు సిబ్బందితో చర్చించవచ్చు.

# క్రెడిట్ కార్డు యూజర్లకు అలర్ట్ బిల్లుగా ముందుగా కడితే ఏం అవుతుంది?




ఈ రోజుల్లో క్రెడిట్ కార్డులు దాదాపు ప్రతి ఒక్కరు వాడుతున్నారు. కానీ నెలవారీ బిల్లు జనరేట్ అయిన వెంటనే, ఒక పెద్ద ప్రశ్న తలెత్తుతుంది. స్టేట్‌మెంట్ అందిన వెంటనే బిల్లు చెల్లించాలా, లేదా గడువు తేదీ వరకు వేచి ఉండటం మంచిదా? బిల్లు చెల్లింపు సమయం మీ క్రెడిట్ స్కోర్‌ను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి ఈ గందరగోళం తరచుగా వినియోగదారులలో కొనసాగుతుంది. ఈ విషయంలో సరైన దశలను, అది మీ ఆర్థిక జీవితాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో చూద్దాం..మీ ఇమెయిల్ లేదా ఫోన్‌లో క్రెడిట్ కార్డ్ స్టేట్‌మెంట్ సందేశం వచ్చినప్పుడు, చాలా మంది గడువు తేదీ వరకు వేచి ఉంటే వారి జ×దీ×ూ స్కోరు పడిపోతుందేమో అని ఆందోళన చెందుతారు. వాస్తవం ఏమిటంటే మీరు స్టేట్‌మెంట్ వచ్చిన వెంటనే చెల్లించాలా లేదా గడువు తేదీలోపు మీ బిల్లును చెల్లించడానికి గ్రేస్ పీరియడ్‌ని ఉపయోగించాలా అనేది మీ క్రెడిట్ స్కోరుకు పట్టింపు లేదు. మీ చెల్లింపు బ్యాంకు నిర్దేశించిన గడువులోపు జరిగితే, మీ ఆర్థిక రికార్డు పూర్తిగా సురక్షితంగా ఉంటుంది. మీ ఆర్థిక సౌలభ్యం, నగదు లభ్యతను బట్టి మీరు ఏదైనా ఎంపికను ఎంచుకోవచ్చుగడువు తేదీ వరకు వేచి ఉండటంలో తప్పు లేదు, కానీ నిర్లక్ష్యం కారణంగా ఈ గడువు దాటితే, మీకు నిజమైన ఇబ్బంది మొదలవుతుంది. బ్యాంకు గడువు తర్వాత చెల్లింపు చేయడం ఆలస్య చెల్లింపుగా పరిగణించబడుతుంది. ఇది మీ మొత్తం క్రెడిట్ చరిత్రను తీవ్రంగా దెబ్బతీసే తీవ్రమైన తప్పు. మీ జ×దీ×ూ స్కోరు దెబ్బతిన్న తర్వాత, భవిష్యత్తులో గృహ రుణం, కారు రుణం లేదా కొత్త కార్డు పొందడం చాలా కష్టం అవుతుంది. అందువల్ల, బిల్లులను సకాలంలో చెల్లించడం ఆర్థిక ప్రాధాన్యతగా చేసుకోవడం చాలా ముఖ్యం.క్రెడిట్ కార్డ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌లలో ఎల్లప్పుడూ రెండు రకాల మొత్తాలు కనిపిస్తాయి. మొత్తం బకాయి, కనీస బకాయి. కనీస మొత్తాన్ని లేదా కనీస బకాయిని చెల్లించడం వల్ల బ్యాంకు జరిమానాలను నివారించవచ్చని, వారి శ్రేయస్సును నిర్ధారిస్తుందని ప్రజలు తరచుగా అనుకుంటారు. అయితే ఆర్థిక దృక్కోణం నుండి, ఇది ఒక పెద్ద ఉచ్చు అని నిరూపించబడింది. మిగిలిన మొత్తం అంటే కనీస మొత్తం, వచ్చే నెలకు ముందుకు తీసుకెళ్లబడుతుంది. బ్యాంకులు దానిపై గణనీయమైన వడ్డీని వసూలు చేస్తాయి. ఈ అలవాటు క్రమంగా గణనీయమైన అప్పుకు దారితీస్తుంది. మీ క్రెడిట్ స్కోర్‌పై దాని ప్రతికూల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. ఎల్లప్పుడూ పూర్తి బిల్లును చెల్లించండి.

# రికార్డ్ స్థాయిలో తిరిగి పుంజుకున్న రూపాయి విలువ! 13 ఏళ్లలో తొలిసారి!



భారత కరెన్సీ మార్కెట్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. =దీ× తీసుకున్న రెండు దశల కఠిన చర్యలు మార్కెట్‌ను ఒక్కసారిగా కుదిపేశాయి. ఈ చర్యల ప్రభావంతో గురువారం రూపాయి విలువ 1.8 శాతం పెరిగి 93.10 వద్ద ముగిసింది. ఇది దాదాపు 13 ఏళ్లలో అత్యంత భారీ ఒక్కరోజు లాభంగా నిలవడంతో పాటు, రూపాయి-డాలర్ సమతుల్యతను తాత్కాలికంగా మార్చింది. గత కొన్ని నెలలుగా రూపాయి తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటూ వచ్చింది. విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, గ్లోబల్ వాణిజ్య ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల వంటి కారణాల వల్ల 2026 ఆర్థిక సంవత్సరంలో రూపాయి దాదాపు 10 శాతం వరకు పడిపోయింది.మార్చి నెలలోనే అదనంగా 4 శాతం క్షీణించడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేసింది. ఈ నేపథ్యంలో ఆర్‌బిఐ సాధారణంగా అనుసరించే డాలర్ విక్రయాలు, వడ్డీ రేట్ల మార్పులు వంటి చర్యలు సరిపోకపోవడంతో, మరింత కఠిన నిర్ణయాలకు దిగింది. ప్రత్యేకంగా బ్యాంకులు ఆన్‌షోర్, ఆఫ్‌షోర్ మార్కెట్ల మధ్య ధరల వ్యత్యాసాన్ని ఉపయోగించుకుని ఆర్బిట్రేజ్ ట్రేడింగ్ ద్వారా లాభాలు ఆర్జిస్తున్నాయని ఆర్‌బిఐ గుర్తించింది. ఈ ప్రక్రియలో డాలర్‌కు కృత్రిమ డిమాండ్ పెరగడంతో రూపాయి మరింత బలహీనపడుతోంది. ఈ పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, బ్యాంకుల నికర ఓపెన్ పొజిషన్‌ను కేవలం 100 మిలియన్ డాలర్లకు పరిమితం చేస్తూ ఆర్‌బిఐ ఆదేశాలు జారీ చేసింది.ఈ నిర్ణయం వల్ల పెద్ద ఎత్తున డాలర్ పొజిషన్లను తగ్గించాల్సి వచ్చిన బ్యాంకులు, మార్కెట్‌లో డాలర్లను అమ్మడం ప్రారంభించాయి. దాంతో సరఫరా పెరిగి రూపాయి బలపడింది. అయితే ఈ చర్యలతో బ్యాంకింగ్ రంగంపై ఒత్తిడి పెరిగింది. నిఫ్టీ బ్యాంక్ సూచీ సుమారు 4 శాతం పడిపోవడం మార్కెట్‌లోని ఆందోళనను ప్రతిబింబించింది. విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ మార్పుల వల్ల బ్యాంకులకు వేల కోట్ల రూపాయల నష్టం సంభవించే అవకాశం ఉంది. మొత్తంగా చూస్తే ఆర్‌బిఐ చర్యలు కేవలం తాత్కాలిక జోక్యం కాకుండా, కరెన్సీ మార్కెట్‌లో నియంత్రణను బలోపేతం చేసే దిశగా తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలుగా భావించబడుతున్నాయి. భవిష్యత్తులో గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు, మూలధన ప్రవాహాలు రూపాయి దిశను నిర్ణయించనున్నాయి.

